మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

గురువారం THURSDAY 20-11-2025 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 141 Issue: 141

20 నవంబర్ 2025 - గురువారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు కార్తీక మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:27 సూర్యాస్తమయం - సా. 5:35 తిథి అమావాస్య మ. 12:16 వరకు తరువాత పాడ్యమి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం విశాఖ ఉ. 10:51 వరకు తరువాత అనురాధ యోగం శోభన ఉ. 9:50 వరకు కరణం నాగవ మ. 12:16 వరకు స్తుఘ్నమ రా. 1:32o వరకు వర్జ్యం మ. 3:28 నుండి సా. 5:16 వరకు దుర్ముహూర్తం ఉ. 10:10 నుండి ఉ. 10:54 వరకు మ. 2:37 నుండి మ. 3:22 వరకు రాహుకాలం మ. 1:25 నుండి మ. 2:48 వరకు యమగండం ఉ. 6:27 నుండి ఉ. 7:51 వరకు గుళికాకాలం ఉ. 9:14 నుండి ఉ. 10:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:51 నుండి తె. 5:39 వరకు అమృత ఘడియలు రా. 2:14 నుండి తె. 4:02 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:39 నుండి మ. 12:23 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున

Published from Jagitial

www.evarthalu.com

# మళ్లీ ఓటరు జాబితా సవరణ



## నేటి నుంచే ప్రారంభం.. ఈ నెల 23న ఫైనల్ జాబితా

### షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ.. 10 రోజుల్లో నోటిఫికేషన్!?

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ఎన్నికల సంఘం కసరత్తును మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా మళ్లీ సవరణ చేసేందుకు ఎస్ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 20వ తేదీ నుంచి ఈనెల 23వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరణ చేయాలని నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ఈనెల 20వ తేదీన ఓటర్ల నుంచి దరఖాస్తులు, అభ్యంతరాలను స్వీకరించనుంది. ఆ తర్వాత అందులో ఉన్న తప్పులను సవరించనుంది. ఆ తర్వాత ఈనెల 21వ తేదీన ఓటర్ల దరఖాస్తులు.. స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కారించనున్నారు. ఇవన్నీ పూర్తి అయిన తర్వాత.. ఈనెల 23 వ తేదీన తుది ఓటర్ల జాబితాతోపాటు.. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ తరుణంలో.. తెలంగాణలో డిసెంబరు రెండో వారంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు -2 వ పేజీలో...



# కామ్రేడ్స్.. లొంగిపోండి!

## ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

### దేశంలో పరిస్థితులు మారాయి


### మనం కూడా మారాలి: మల్లోజుల

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ఆపరేషన్ కగార్ కారణంగా మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఇప్పటికే పలువురు మావోయిస్టు కీలక నేతలు మృతి -2 వ పేజీలో...

# మారేడుమిల్లి.. మళ్లీ రక్తసిక్తం

## పచ్చని అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఏడుగురు మావోయిస్టులు మృతి..ఇప్పటిదాకా 50 మంది నక్సల్స్ అరెస్ట్



### ఏపీలోకి చొరబాట్లు పెరిగాయి: లడ్డా

అల్లూరి సీతారామరాజు జిల్లా, నవంబర్ 19 (ఈవార్తలు): ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య రంపచోడవరం మండలం జీఎం వలసా ప్రాంతంలో భీకరమైన ఎదురుకా ల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవా రిగా.. వారి పేర్లు -2 వ పేజీలో...

# ఇందిర స్ఫూర్తితో... ప్రజాపాలన




కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు

## డిసెంబర్ 9 వరకు గ్రామీణ మహిళలకు.. మార్చి 1 నుంచి పట్టణ మహిళలకు చీరలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి.. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజాపాలన సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పాలన బలహీన వర్గాలకు సువర్ణ అధ్యాయమని, ఆమె పరిపాలన ఒక మోడల్ అని కొనియాడారు.

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో 'ప్రజాపాలన' అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలనే ఉద్దేశంతోనే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించామని వెల్లడించారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ జయంతి రోజు అయిన బుధవారం ప్రారంభించి డిసెంబర్ 9 వరకు పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం -2 వ పేజీలో...



# అన్మోల్ బిష్ణోయ్‌కి 11 రోజుల రిమాండ్

లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు, అంతర్జాతీయ కాంట్రాక్ట్ కిల్లర్‌గా, ఆయుధ స్మగ్లర్‌గా పేరుగాంచిన గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌కి పాటియాలా కోర్టు 11 రోజుల ఎన్ఐఏ రిమాండ్ విధించింది. అన్మోల్‌ను అమెరికా అధికారులు మంగళవారం డిపోర్ట్ చేసి భారత్‌కు పంపించారు. దాంతో బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్మోల్ బిష్ణోయ్ దిగగానే ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు.

న్యూఢిల్లీ: సాయంత్రం పాటియాలాలోని ఎన్ఐఏ కోర్టులో హాజరు పరచగా అన్మోల్ బిష్ణోయ్‌కి న్యాయమూర్తి 11 రోజుల రిమాండ్ విధించారు. దాంతో ఈ 11 రోజులపాటు ఎన్ఐఏ అధికారులు సిద్ధిఖీ హత్యపై అన్మోల్‌ను విచారించనున్నారు. మహారాష్ట్రకు చెందిన బాబా సిద్ధిఖీ హత్య కేసులో అన్మోల్ బిష్ణోయ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. అమెరికాలో ఉన్న అతడిని భారత్‌కు పంపించాలని బాబా సిద్ధిఖీ కుమారుడు అమెరికా కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాల మేరకు అక్కడి అధికారులు బిష్ణోయ్‌ని భారత్‌కు అప్పగించారు. అనంతరం ఎన్ఐఏ అధికారులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## బంగారం-వెండి ధరలు



| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.12,486 |
| వెండి (గ్రాము): | రూ.176 |
| ప్లాటినం (గ్రాము): | రూ.4,357 |

# మనతోనే సత్యసాయి ప్రేమ

## ఆయన బోధనలు లక్షల మందికి మార్గం

### జయంతోత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టం: మోదీ

పుట్టపర్తి, నవంబర్ 19 (ఈవార్తలు): పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం పుట్టపర్తిలో పర్యటించిన మోదీ.. సత్యసాయి బోధనల ప్రభావంతో దేశమంతా కనిపిస్తోందని అన్నారు. సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. పుట్టపర్తి ఆధ్యాత్మిక భూమి అని, సత్యసాయి భౌతికంగా మనతో లేకున్నా.. ఆయన ప్రేమ మనతోనే ఉ ందన్నారు. ప్రేమ, సేవకు సత్యాసాయి బాబా ప్రతిరూపంగా నిలిచారని కొనియాడారు. భక్తి, జ్ఞానం, కర్మ అనేవి సేవతోనే ముడిపడి ఉంటాయి.. బాబా జీవితం.. వసుధైక కుటుంబం అనే భావనతో సాగింది.. బాబా సేవే పరమావధిగా భావించారని చెప్పారు. అంతకుముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవలకు గుర్తుగా రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను మోదీ ఆవిష్కరించారు. సత్యసాయి బాబా తరువాయి 2 వ పేజీలో...



## విశ్వవాణి



నాణెం పరిమాణపు జనరేటర్‌ను అభివృద్ధి చేసి వహ్వా! అనిపించారు జపాన్ శాస్త్రవేత్తలు. ఆ జనరేటర్ నీటి ఆవిరిని పీల్చుకొని దాన్నుంచి 24 గంటల పాటు విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. అందుకోసం సౌరశక్తిని గానీ, గాలిని గానీ, నదీజలాలు గానీ అవసరం లేదు.





# కాంగ్రెస్ దొంగ ఓట్లు

## కర్ణాటక నుంచి మనుషులను తీసుకొచ్చారు.. ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారు

### ఎవరికి సమస్య వచ్చినా అండగా ఉంటాం.. జూబ్లీహిల్స్ నేతలకు కేటీఆర్ భరోసా

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు.

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి తరువాయి 2 వ పేజీలో...



# గీత దాటితే వేటే!

## ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సస్పెండ్

### బీజేపీ కార్యకర్తలకు రాంచందర్ రావు హెచ్చరిక

పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.

నాంపల్లి/హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని అన్నారు. పత్తి రైతులు ఎవరూ దిగులు చెందరాదని, మార్చి వరకూ మొత్తం పత్తిని సిసిఐ కొనుగోలు -2 వ పేజీలో...



# ప్రశ్నిస్తే అణచివేతలు

## సర్కారుపై కవిత ఫైర్

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత (కవిత) తన కార్యకర్తలు, -2 వ పేజీలో...

## రాశి ఫలాలు

20.11.2025

మేషం: ఉద్యోగాలలో అధికారులతో అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యమైన పనులలో ఆలోచించి ముందుకు సాగడం మంచిది. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. కుటుంబసభ్యులతో చిన్నపాటి వివాదాలు ఉంటాయి.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో ఆశించిన విధంగా సాగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరులతో వివాదాలు పరిష్కారమవుతాయి. ఉద్యోగ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. దూరపు బంధువుల కలయిక సంతోషాన్నిస్తుంది. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మిధునం: వృత్తి వ్యాపారాలలో ఆశించిన లాభాలు పొందుతారు. సంతానం విద్యా ఉద్యోగ విషయాల్లో శుభవార్తలు అందుతాయి. ఉద్యోగాలలో హెూదాలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో అప్రయత్న కార్యసిద్ధి కలుగుతుంది. కొన్ని వ్యవహారాలలో ఆప్తుల సలహాలు కలసి వస్తాయి.

కర్కాటకం: దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధు మిత్రులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. ఉద్యోగ యత్నాలు మందకొడిగా సాగుతాయి. వ్యాపారాలలో స్వల్ప నష్టాలు తప్పవు. ఆర్థిక ఇబ్బందుల వలన నూతన ఋణప్రయత్నాలు చేస్తారు. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది.

సింహం: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. చేపట్టిన వ్యవహారాలలో అవాంతరాలు కలుగుతాయి. ఉద్యోగాలు సహెూద్యోగులతో చిన్నపాటి మాటపట్టింపులు ఉంటాయి. ఇంటా బయట గందరగోళ పరిస్థితులు ఉంటాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కన్య: సంఘంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగ్గా ఉంటుంది. విలువైన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో మరింత అనుకూల వాతావరణం ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో కీలక నిర్ణయాలు అమలు పరుస్తారు. చేపట్టిన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

తుల: సంతాన విద్యా ఉద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. ముఖ్యమైన పనులలో అవాంతరాలు కలుగుతాయి. వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఉద్యోగాలలో గందరగోళ వాతావరణం ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. మంచి మాటతీరుతో ఇంటా బయట అందరిని ఆకట్టుకుంటారు. వ్యాపారాలు ఉత్సాహవంతంగా సాగుతాయి. నిరుద్యోగుల కలలు ఫలిస్తాయి సమాజంలో గౌరవ మర్యాదలు లోటుండదు. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.

ధనస్సు: వ్యాపార, ఉద్యోగాలలో స్వల్ప వివాదాలు తప్పవు. చేపట్టిన వ్యవహారాలలో స్వల్ప ఆటంకాలు ఉంటాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. నూతన రుణాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

మకరం: గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. సంతాన ఉద్యోగ యత్నాలు సానుకూల మౌతాయి. కొత్త వ్యక్తుల పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో మెరుగ్గా రాణిస్తారు. చిన్ననాటి విషయాలు గుర్తు చేసుకుని బాధపడతారు.

కుంభం: సంతాన వివాహ విషయమై చర్చలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. చేపట్టిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. చిన్ననాటి మిత్రులతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామితో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మీనం: వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. బంధు మిత్రులతో అకారణ వివాదాలు ఉంటాయి. చేపట్టిన పనులు వాయిదా పడుతాయి. ఉద్యోగాలలో అదనపు పనిఒత్తిడుల వలన తగిన విశ్రాంతి ఉండదు. ప్రయాణాలు వీలైనంత వరకు వాయిదా వేయడం మంచిది. సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

# మళ్లీ ఓటరు జాబితా



**మొదటి పేజీ తరువాయి**


షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. డిసెంబర్ నెలాఖరులోపు రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సమాచారం. డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనుండటంతో.. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల నగారా మోగించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే దృష్టి పెట్టాయి. ఇటీవల సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం.. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు.. న్యాయనిపుణుల సలహాలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ రిపోర్ట్ ఇవ్వగా.. దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ నెల 24వ తేదీన హైకోర్టులో ఈ అంశంపై విచారణ ఉందని వెల్లడించారు. మార్చి 31 లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే.. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థానిక ఎన్నికలను పూర్తి చేసే దిశగా చర్యలు ప్రారంభించింది.



# కామ్రేడ్స్.. లొంగిపోండి!

**మొదటి పేజీ తరువాయి**

చెందారు. ఈ నేపథ్యంలో మాజీ మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టు నేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో తాజాగా మల్లోజుల వేణుగోపాల్ స్పందిస్తూ మావోయిస్టులు ఆయుధాలు వీడాలని వీడియో సందేశం పంపిచారు. ఈ సందర్భంగా మల్లోజుల.. మావోయిస్టులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులు చనిపోతున్నారు. ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతో పాటు పలువురి ప్రాణాలు పోయాయి. దేశంలో పరిస్థితులు మారాయి.. మనం కూడా మారాలి. మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నాను. లొంగిపోవాలనుకునే మావోయిస్టులు తనకు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా తన ఫోన్ నంబర్ 8856038533 ఇచ్చారు.



## మారేడుమిల్లి.. మళ్లీ రక్తసిక్తం

**మొదటి పేజీ తరువాయి**

జోగారావు(టెక్ శంకర్), జ్యోతితో పాటు సురేశ్, గణేష్, వాసు, అనిత, షమ్మిగా వారిని గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్హా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా మద్వితో పాటు మరో ఐదుగురిని మట్టుబెట్టినట్లు డీజీ వివరించారు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే మరణించారని, ఆయన్ను పట్టుకుని చంపారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డీజీ తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మొత్తం 50 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 23 మంది ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అరెస్టయిన వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో దాడులు పెరగడంతో మావోయిస్టులు ఏపీలోకి ప్రవేశిస్తున్నారని, ఈ క్రమంలోనే పట్టుబడుతున్నారని పేర్కొన్నారు. వీరిలో సీనియర్ నేతలు, లాజిస్టిక్స్ హ్యాండ్లర్లు, కమ్యూనికేషన్ ఆపరేటర్లు, ఆర్మ్డ్ ప్లాటూన్ సభ్యులు, పార్టీ క్యాడర్లు ఉన్నారు. మాడ్వీ హిడ్మాతో సన్నిహితంగా ముడిపడినవారే ఎక్కువగా అరెస్టయ్యారు. ఈ ఆపరేషన్లు ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా నిర్వహించామని, మావోయిస్టుల నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

**ఎన్‌కౌంటర్ అయిన వారిలో దేవ్‌జీ, ఆజాద్ లేరు: లడ్హా**

ఎన్‌కౌంటర్‌లో చనిపోయినవారిలో దేవ్ జీ, ఆజాద్ లేరని, టెక్ శంకర్ ఒక్కరే కీలకమైన నేత అని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ లడ్హా ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన టెక్ శంకర్ ఆంధ్ర-ఒడిశా బార్డర్ (ఏఓబి) ప్లూటూన్ కమాండర్. ఐఈడీలు, ఆయుధాల తయారీ, కమ్యూనికేషన్ నిపుణుడు.

# కాంగ్రెస్ దొంగ ఓట్లు

**మొదటి పేజీ తరువాయి**

ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. కర్ణాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. విషాదంలో ఉన్నా హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు.

**మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారు : హరీశ్‌రావు**

హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## గీత దాటితే వేటే!

**మొదటి పేజీ తరువాయి**

చేస్తుందని రాంచందర్ రావు భరోసా ఇచ్చారు. పత్తి కొనుగోలు విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన రైతులను కోరారు. పత్తి రైతులు తమ వద్ద ఉన్న పత్తి విక్రయానికి కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నదని ఆయన దుయ్యబట్టారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధుకు 'బంద్' విధించి, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై విమర్శలు చేస్తున్నదని ఆయన విమర్శించారు. రుణ మాఫీ అమలు చేయకపోవడంతో రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో వత్తిడికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా పుల్లెంల గ్రామానికి చెందిన ఓ రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమని అన్నారు. మరోవైపు బిఆర్ఎస్ తాము అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు కేంద్రంపై ఆరోపణలు చేస్తున్నదని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపించిన ఘన చరిత్ర ఆ పార్టీకి ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పత్తి రైతుల వద్ద ఉన్న మొత్తం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పత్తి దిగుబడి ఎంత వచ్చినా సిసిఐ కొనుగోలు చేస్తుంది కాబట్టి పత్తి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సిసిఐ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లను, జిన్నింగ్ మిల్స్, ఎంఎస్‌పి అమలుకు ప్రధాని నరేంద్ర మోడీ అన్ని విధాలా చర్యలు చేపట్టారని రాంచందర్ రావు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే రెండు వందలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటైనట్లు ఆయన వివరించారు. వరకు కేవలం లక్షల బేళ్ళు మాత్రమే కొనుగోలు జరిగితే, నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లక్షల బేళ్ళు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. దళారుల వ్యవస్థకు ఆస్కారం లేకుండా చేసేందుకు, మిల్లుల వద్ద రద్దీ, గందోళగోళం లేకుండా చేసేందుకు వీలుగా కేంద్రం తీసుకుని వచ్చిన యాప్‌ను రైతులు ఉపయోగించుకోవాలని రాంచందర్ రావు తెలిపారు.



## ప్రశ్నిస్తే అణచివేతలు

**మొదటి పేజీ తరువాయి**

హెచ్ఎంఎస్ సింగరేణి యూనియన్ నాయకులతో కలిసి ఇవాళ నగరంలోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కవితతో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే, తన అరెస్ట్‌పై కల్వకుంట్ల కవిత తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణచివేస్తోందని ఘాటుగా విమర్శించారు. తన నిర్బంధం ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యక్తీకరణ పట్ల పెరుగుతున్న అసహనాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. సింగరేణిలో ఆధారిత ఉద్యోగాలను పునరుద్ధరించడం, వైద్య బోర్డును ఏర్పాటు చేయడం అనే డిమాండ్లను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## ఇందిర స్ఫూర్తితో...ప్రజాపాలన

**మొదటి పేజీ తరువాయి**

మార్చి 8 వరకు పంపిణీ చేయనున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేస్తామని మొత్తం కోటి చీరలను రెండు విడతలుగా అందిస్తామని సీఎం స్పష్టం చేశారు. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకొని ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాలని ఆయన పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వంలో మహిళా సాధికారతకు, ఆర్థిక ఉన్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని విమర్శిస్తూ.. తమ ప్రభుత్వం మొదటి విడతగా రూ. 22,500 కోట్ల వ్యయంతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ప్రకటించారు. మహిళలకు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలనే యజమానులను చేశామని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరా గాంధీ భూ సంస్కరణలతో పేదలకు భూపంపిణీ చేశారని.. ప్రపంచ దేశాల బెదిరింపులకు భయపడకుండా పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని సీఎం గుర్తు చేశారు. రాజకీయాల్లోనూ మహిళలకు తమ ప్రభుత్వం తగిన ప్రాధాన్యం కల్పిస్తోందని పేర్కొన్నారు.

# మనతోనే సత్యసాయి ప్రేమ

**మొదటి పేజీ తరువాయి**

జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రధాని మోదీతో పాటు పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు.. ప్రపంచంలో మనకు కనిపించిన ప్రత్యక్ష దైవం సత్యసాయి అని అన్నారు. సత్యసాయికి సమ్మోహన శక్తి ఉందని.. ఎంతో మంది నాస్తికులను ఆధ్యాత్మికతవైపు మళ్లించారని గుర్తు చేశారు. మానవసేవే.. మాధవ సేవ అని సత్యసాయి బాబా భావించేవారని.. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ.. బాబా బోధనలు తనలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని అన్నారు. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు నా వెంట్రుకలు



సత్యసాయిలా ఉన్నాయనే వారని గుర్తు చేసుకున్నారు. తన మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయని చెప్పారు. ఆయన బోధనలు తనకు మార్గదర్శనం చేశాయని, బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించా-నని సచిన్ టెండూల్కర్ చెప్పుకొచ్చారు. సినీ నటి ఐశ్వర్యరాయ్ మాట్లాడుతూ.. స్వామి బోధనలు ప్రేమ, సేవ, ఆధ్యాత్మిక క్రమశిక్షణ అనే సందేశాన్ని చాటిచెపుతాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఆయన మార్గనిర్దేశం చేశారని వెల్లడించారు.



## నీ బతుకేమవుతుందో ఆలోచించు

**రాజమౌళికి చికోటి ప్రవీణ్ వార్నింగ్**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిపై బీజేపీ నేత చికోటి ప్రవీణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రాజమౌళి, హిందువులు నీ సినిమాలు చూడకపోతే నీ బతుకేమవుతుందో ఆలోచించుకో. నీ సినిమాలను నాస్తిక



కుక్కలతోనే తీయాలి" అని తీవ్రంగా స్పందించారు. రాజమౌళి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే హిందూ ద్రోహిగా మిగిలిపోతాడని హెచ్చరించారు. హిందూ సమాజం ఆగ్రహిస్తే రాజమౌళి బతుకు హీరో నుంచి జీరో అవుతుందని అన్నారు. మదమెక్కిన ఏనుగు మురికి కాలువలో పడినట్లుగా ఎస్.ఎస్. రాజమౌళి వ్యవహార శైలి ఉందని ఆయన అన్నారు. ఆయన అద్భుతమైన దర్శకుడు అనే ఉద్దేశంతో అందరూ అభిమానిస్తారని అన్నారు. కానీ ఒక్క ప్రకటనతో హిందూ సమాజంలో ఆయనపై వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఎస్.ఎస్. రాజమౌళి దేవుడిని నమ్మకుంటే తమకు వచ్చిన సమస్య ఏమీ లేదని, కానీ విమర్శించడం సరికాదని అన్నారు. మీ ప్రతి సినిమాకు ముందు దేవుడికి పూజ చేసి ఎందుకు ప్రారంభోత్సవం చేస్తున్నావో చెప్పాలని ప్రశ్నించారు. దేవుడి కథలతో డబ్బులు సంపాదించాడని అందరూ చెబుతున్నారని, అందులో వాస్తవం ఉందని అన్నారు. నాస్తిక కుక్కలతోనే సినిమా తీయాలని రాజమౌళికి సూచించారు. నీ సినిమాలకు కూడా నాస్తిక కుక్కలనే అనుమతించు అని వ్యాఖ్యానించారు. అహంకారంతో విర్రవీగే భల్లాలదేవ చివరకు ఎలా పతనమయ్యాడో నీ సినిమా బాహుబలిలోనే చూపించావు... ఈరోజు నీవు అదే అహంకారంతో ప్రవర్తిస్తే నీ పతనం ఖాయం అని హెచ్చరించారు. హిందువుల మనోభావాలను కించపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.



# కేరళలో అయ్యప్పలకు అవమానం!

**అడ్రస్ అడిగితే పోలీసుల అసభ్య వ్యాఖ్యలు**

**చంద్రబాబు, రేవంత్ జోక్యం చేసుకోవాలి**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అయ్యప్ప స్వాములకు సంబంధించి ఒక విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప మాల వేసుకుని వెళ్లిన తెలుగువారికి ప్రతి సంవత్సరం ఏదో రకంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి విషయంలో చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన వారికి కేరళలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాకు చెందిన అయ్యప్ప స్వాములు సమూహంగా వెళ్లగా, వారికి దారి తెలియక పోలీసులను అడ్రస్ అడిగితే అసభ్యకరంగా సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ పోలీసులు, ప్రభుత్వం నుంచి మన స్వాముల ప్రతి సంవత్సరం ఈ తరహా అవమానాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అందుకే, తెలుగు స్వాములకు ఇబ్బందులు తలెత్తకుండా తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి తిరుపతికి వెళితే ఇక్కడికి చెందిన కోఆర్డినేటర్ ఉంటారని, ఈ తరహా సదుపాయం కేరళలోనూ ఏర్పాటు చేయాలని చంద్రబాబు, రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గోదావరి జిల్లా భక్తుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేరళ పోలీసులపై చర్యలు తీసుకునేలా చంద్రబాబు అక్కడి వారితో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీసులతో మాట్లాడాలని రాజాసింగ్ అన్నారు.

# నేనొక్కడినే.. ఏం చేసుకుంటారో చేసుకోండి

**పోలీసుల విచారణలో 'ఐబొమ్మ' రవి వెల్లడి!**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడిగా భావిస్తున్న ఇమంది రవి అరెస్టుతో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం సినిమా పైరసీ మాత్రమే కాకుండా 10 దేశాల్లో నెట్‌వర్క్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ ద్వారా వందల కోట్ల రూపాయల మేర అక్రమ దందా నడిపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. కేసు వివరాలను తమకు అందించాలని హైదరాబాద్ పోలీసులను కోరింది. గతంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన రవి, తన జీతం సరిపోకపోవడంతో పాటు, భార్య, అత్తమామలు చులకనగా మాట్లాడటంతో సులభంగా డబ్బు సంపాదించాలని పైరసీ మార్గాన్ని ఎంచుకున్నట్లు





విచారణలో అంగీకరించాడు. "నేను ఒంటరిని, నన్ను పట్టించుకునేవారు లేరు, ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ పోలీసులకే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్టు తెలిసింది. ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన అతడిని, కూకట్‌పల్లిలోని నివాసంలో ఉండగా పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం రవి తన ఆదాయంలో కేవలం 20 శాతం మాత్రమే పైరసీ ద్వారా, మిగిలిన 80 శాతం ఆదాయాన్ని బెట్టింగ్ యాప్‌లకు యూజర్లను మళ్లించడం ద్వారా సంపాదించాడు. ఈ డబ్బును క్రిప్టో కరెన్సీ, హవాలా మార్గాల్లో విదేశీ ఖాతాలకు తరలించినట్లు గుర్తించారు. ఇప్పటికే అతడి బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 3.5 కోట్లను స్తంభింపజేశారు. రవి నెట్‌వర్క్‌లో పలువురు విదేశీయులు కూడా ఉన్నారని, వారిపైనా కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న రవి, ఎవరితోనూ మాట్లాడకుండా ముభావంగా ఉంటున్నాడు. తనను కలిసేందుకు వచ్చిన న్యాయవాదులతో మాట్లాడేందుకు కూడా నిరాకరించాడు. విదేశీ పౌరసత్వం ఉన్న రవి దేశం విడిచి పారిపోయే ప్రమాదం ఉండటంతోనే అరెస్ట్ చేశామని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# ఒక్కరిని అరెస్టు చేస్తే అంతా ఆగదు

**ఒకడు పోతే మరొకడు వస్తాడు: సీవీ ఆనంద్**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్ట్ కావడంతో పైరసీకి అడ్డుకట్ట పడినట్లేనని చాలామంది భావిస్తున్నారు. ఈ అరెస్ట్‌తో సైబర్ నేరాలు ఆగిపోతాయా అనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్ 'ఎక్స్' వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన సైబర్ నేరాలు లేదా పైరసీ పూర్తిగా ఆగిపోతాయని అనుకోవడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఐబొమ్మ నిర్వాహకుడు సుమారు 50 లక్షల మంది యూజర్ల డేటాను డార్క్ వెబ్‌లో అమ్మినట్లు తేలడంతో ఆ సైట్‌ను సందర్శించిన



వారిలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో సీవీ ఆనంద్ స్పందిస్తూ.. "హ్యాకర్లు, హ్యాకింగ్ అనేవి నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. ఒకడు పోతే మరొకడు వస్తాడు, వాడు కూడా మరింత అధునాతన టెక్నాలజీతో నేరాలకు పాల్పడతాడు" అని పేర్కొన్నారు. పెద్ద దొంగల ముఠాలను పట్టుకున్నంత మాత్రాన దొంగతనాలు, మోసాలు ఆగిపోయాయా? అని ఆయన ప్రశ్నించారు. మనిషి ఉన్నంతకాలం ఇలాంటి నేరాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాలు పెరగడానికి సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికే మూలకారణమని సీవీ ఆనంద్ విశ్లేషించారు. ఇలాంటి నేరాల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి నివారణ ఒక్కటే మార్గమని హితవు పలికారు. ప్రజలు తమ సైబర్ స్పేస్, ఆన్‌లైన్ ఖాతాల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "జీవితంలో ఏదీ ఉచితంగా రాదు" అంటూ ప్రముఖ దర్శకుడు రాజమౌళి చెప్పిన మాటే నిజమని ఆయన పునరుద్ఘాటించారు.

# కవిత ప్రశ్నకు జవాబు చెప్పాలి: తుమ్మల

ఖమ్మం, నవంబర్ 19 (ఈవార్తలు): 'మీ ఇంటి ఆడబిడ్డ కవిత అడిగే ప్రశ్నలకు ముందుగా బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి' అని బీఆర్ఎస్ పెద్దలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిలదీశారు. బీఆర్ఎస్ పెద్దలు తమ ఇంట్లో కుంపటిని రాష్ట్రమంతటా పెట్టవద్దని అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తుమ్మల నాగేశ్వరరావు వంటి సీనియర్ నాయకులను వదులుకోవడం కేసీఆర్ చేసిన తప్పని ఆమె అన్నారు. ఆ ప్రభావం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యల నేపథ్యంలో తుమ్మల బుధవారం పైవిధంగా స్పందించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. పత్తి కొనుగోలు చేయాలని ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెబుతున్నారని, మరోవైపు సీసీఐ నిబంధనలతో రైతులను ఇబ్బంది పెడుతోందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎంఎస్‌పీకి పంటలు కొనే రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 20 శాతం వరకు తేమ ఉన్నా పత్తి కొనాలని సీసీఐకి చెప్పినట్లు తెలిపారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



# పయోజనానికి ప్రజాస్వామ్యంపై దాడి చేస్తావా?

**కాంగ్రెస్ అగ్రనేతకు 272 మంది ప్రముఖుల లేఖ**

**వారిలో రిటైర్డ్ జడ్జిలు, మాజీ అధికారులు, సైనికాధికారులు**

న్యూఢిల్లీ: భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు.

## ఆర్బీఐ అధికారులమంటూ 7 కోట్లు లూటీ!

**బెంగళూరులో పట్టపగలే భారీ దోపిడీ**

**సీఎంఎస్ సిబ్బంది ప్రమేయంపై అనుమానం**

బెంగళూరు: కర్ణాటక రాజధాని బెంగళూరులో పట్టపగలే సినీ ఫక్కీలో భారీ దోపిడీ జరిగింది. ఏటీఎంలలో నింపేందుకు తరలిస్తున్న రూ. 7.11 కోట్ల నగదుతో ఉన్న వాహనాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో అప్రమత్తమైన బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ నగరం మొత్తం హై అలర్ట్ ప్రకటించారు. నిందితులు తప్పించుకోకుండా నగర సరిహద్దుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సౌత్ ఎండ్ సర్కిల్ వద్ద సీఎంఎస్ సిబ్బంది ఏటీఎంలో నగదు నింపేందుకు సిద్ధమవుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇన్నోవా కారులో వచ్చిన 7-8 మంది దుండగులు, తాము ఆర్బీఐ అధికారులమంటూ సిబ్బందిని బెదిరించారు. వాహనంలోని గన్‌మన్లు, ఇతర సిబ్బందిని కిందకు దించి, డ్రైవర్‌ను మాత్రం వాహనంలోనే ఉంచి డెయిరీ సర్కిల్ వైపు తీసుకెళ్లారు. డెయిరీ సర్కిల్ ఫ్లైఓవర్‌పై వాహనాన్ని ఆపి, అందులోని నగదును తమ ఇన్నోవా కారులోకి మార్చుకొని అక్కడి నుంచి పరారయ్యారు. దోపిడీకి ఉపయోగించిన ఇన్నోవా కారుకు నకిలీ నంబర్ ప్లేట్ (కేఏ 03 ఎన్‌సీ 8052) ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నంబర్ వాస్తవానికి కల్యాణ్ నగర్‌కు చెందిన స్విఫ్ట్ కారుదని తేలింది. ఈ ఘటనపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన జరిగిన 45 నిమిషాల నుంచి గంట ఆలస్యంగా సిబ్బంది

## ఇండిగోకు 20 లక్షల జరిమానా

నిబంధనలు ఉల్లంఘించినందుకు డీజీసీఏ చర్యలు

న్యూఢిల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) భారీ జరిమానా విధించింది. ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో ఇన్‌స్ట్రుమెంట్ ఫ్లైట్ ప్రొసీజర్‌కు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను, రూ. 20 లక్షల ఫైన్ కట్టాలని ఆదేశించింది. ఈ విషయాన్ని ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్టాక్ ఎక్స్ఛేంజ్ బీఎస్ఈకి అధికారికంగా తెలియజేసింది. విమానయాన నిబంధనల ప్రకారం, ఎయిర్‌పోర్టులలో 'స్టాండర్డ్ ఇన్‌స్ట్రుమెంట్ డిపార్చర్', 'ఇన్‌స్ట్రుమెంట్ ఫ్లైట్ ప్రొసీజర్' లను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మాత్రమే రూపొందించి, అమలు చేయాల్సి ఉంటుంది.

## సౌదీలో కరీంనగర్ వాసి మృతి

గన్నేరువరం, నవంబర్ 19 (ఈవార్తలు): సౌదీ అరేబియాలో కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. గన్నేరువరం మండలం, హనుమాజిపల్లెకు చెందిన వీరయ్య ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ ఒక కంపెనీలో కొన్నాళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ రోజు కారును పార్క్ చేసి అందులోనే సేద తీరుతుండగా గుండెపోటు రావడంతో మరణించాడు. స్థానికులు, కంపెనీలోని ఇతర కార్మికులు వైద్యులకు సమాచారం అందించగా, అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. తోటి కార్మికులు వెంటనే కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పిస్తాహౌస్ యాజమాని ఇంట్లో 5 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): పన్ను ఎగవేత అనుమానంపై హైదరాబాద్‌లోని ప్రముఖ బిర్యానీ హోటళ్ల యజమానుల ఇళ్లలో ఆదాయపన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. పిస్తాహౌస్ యజమాని ఇంట్లో రూ.5 కోట్లు గుర్తించారు. అంతకుముందు పిస్తా హౌస్, మెహ్‌ఫిల్, షాగౌస్ హోటళ్లలో చేపట్టిన తనిఖీల్లో పెద్ద సంఖ్యలో హార్డ్‌డిస్కులు, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు హోటళ్లలోనూ ఆన్‌లైన్ ద్వారా తీసుకున్న ఆర్డర్లకు సంబంధించి సరైన వివరాలు లేవని గుర్తించారు. మొత్తం 30 ప్రాంతాల్లో జరిగిన ఈ సోదాల్లో 35కి పైగా బృందాలు పాల్గొన్నాయి.

## 'రైజింగ్' కోసమే విజన్ డాక్యుమెంట్

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): హైదరాబాద్: రాష్ట్రం రెండేళ్లలో సాధించిన ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో 2047 విజన్ డాక్యుమెంట్‌పై సమావేశం నిర్వహించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్య సాధన కోసం అడుగులు వేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఐఎస్‌బీ అధికారులు.. వివిధ శాఖలను సంప్రదించి ప్రాథమిక కసరత్తు పూర్తి చేశారన్నారు. తెలంగాణను ఎలా తీర్చిదిద్దనున్నామో డాక్యుమెంట్ ద్వారా వివరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం తదితర విషయాలను డాక్యుమెంట్‌లో ప్రస్తావించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ శాఖల కార్యదర్శులు, మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌కు తుది రూపు తీసుకురావాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నాటికి ఉప్పల్ కారిడార్ పూర్తి: కోమటిరెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు వచ్చే దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్‌అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ - వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ - వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

## పోలీస్ కస్టడీకి ఐబొమ్మ రవి

**ఐదు రోజుల పాటు కస్టడీకి కోర్టు అనుమతి**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ పైరసీ కేసులో అరెస్ట్ అయిన అతడిని ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు రవిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, ఐదు రోజుల కస్టడీకి అనుమతినిచ్చారు. దీంతో పోలీసులు రవిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. కొత్త సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను పైరసీ చేస్తూ చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడన్న ఆరోపణలతో ఇమంది రవిని గత శనివారం కూకట్‌పల్లిలో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఏడేళ్లుగా ఐ బొమ్మతో పాటు బప్పం, ఐ విన్, ఐ రాధ టీవీ వంటి పేర్లతో పలు వెబ్‌సైట్లను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. రవి నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌లో పోలీసులు జరిపిన సోదాల్లో రూ.3 కోట్ల నగదు, వందల సంఖ్యలో హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌కు తరలించి విచారించారు. తాజాగా కోర్టులో హాజరుపరచగా, కస్టడీకి అనుమతి లభించింది.

## హిడ్మా అడిగితే సరెండర్ చేయించేవాడిని

**సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని ఆవేదన**

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): మావోయిస్టు నేత హిడ్మాను చంపి, దానిని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన ఆరోపణలు చేశారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. "హిడ్మా కోరి ఉంటే నేనే స్వయంగా డీజీపీకి సరెండర్ చేయించేవాడిని. కానీ అతన్ని చంపేసి ఎన్‌కౌంటర్ అంటున్నారు" అని కూనంనేని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల పక్షాన న్యాయపోరాటం చేస్తామని, ఈ అంశంపై చర్చించేందుకు గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలి కానీ, ఇలా చంపడం సరికాదని విమర్శించారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని తప్పుబట్టారు. "ఇదేమైనా యుద్ధమా?" అని ప్రశ్నించారు. దండకారణ్యంలోని విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని హతమారుస్తోందని ఆయన



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వేములవాడ, నవంబర్ 19 (ఈవార్తలు): వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం ఇందిరా గాంధీ అని కొనియాడారు. సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించి గెలిచిన సంకల్పం ఆమెది అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బో%శీ%దిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, వలి, మైలారం రాము, రమేష్, పోకల అశోక్ తదితరులు ఉన్నారు.



# మత్స్యకారుల ఆదాయ పెంపే లక్ష్యం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**జగిత్యాల జిల్లా కంపెల్లి చెరువులో చేపపిల్లల విడుదల**

వెల్గటూర్, నవంబర్ 19 (ఈవార్తలు): మత్స్యకారుల ఆదాయ పెంపే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామంలోని కంపెల్లి చెరువులో 48,500 చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం వెల్గటూర్ మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చేపల పెంపకం కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాల పెంపు, మార్కెట్ సదుపాయాల విస్తరణ ఈ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. జగిత్యాల జిల్లాలో 765 చెరువులలో 2.44 కోట్ల విలువైన 1.69 కోట్ల ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్, జిల్లా మత్స్య శాఖ అధికారి కే సురేష్ బాబు, వెల్గటూర్, ఎండపెల్లి మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు,మత్స్య శాఖ అధికారులు చిట్యాల గంగాధర్, అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానం పూర్తి చేస్తా

**ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తా**

**ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నెరవేర్చుతా**

**కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు**

కడప, నవంబర్ 19 (ఈవార్తలు): ఎన్ని సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సరే, రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్ కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక' నుంచి 'అన్నదాతా సుఖీభవ' పథకంలో భాగంగా పీఎం కిసాన్ రెండో విడత నిధులను ఆయన రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, నీటిపారుదలపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.గత జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమానికి కమలాపురం వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఉత్సాహం అద్భుతమని గుర్తుచేసుకున్నారు. ఇప్పటికీ వారిలో అదే ఉత్సాహం కనిపిస్తోందని కొనియాడారు. కడప గడ్డపై మహానాడును విజయవంతం చేసి తెలుగుదేశం



పార్టీ సత్తాను నిరూపించారని స్థానిక నేతలను, కార్యకర్తలను అభినందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలుపై కొందరు సందేహాలు వ్యక్తం చేసినా, వాటన్నింటినీ 'సూపర్ హిట్' చేసి చూపించామని అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసానికి గురైంది. అయినా, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక పద్ధతులు అలవర్చుకోవాలని సీఎం సూచించారు. "నేనూ రైతు బిడ్డనే. మా నాన్నకు పొలం పనుల్లో సాయం చేసేవాడిని. పాత పద్ధతుల్లోనే సాగు చేస్తామంటే నష్టాలు తప్పవు. డిమాండ్ ఆధారిత పంటలు పండించాలి. మన పంటలను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది" అని ఆయన అన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పంచసూత్రాలను పాటిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే తాను పొత్తు రాజకీయాలు చేశానని, డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని చంద్రబాబు వివరించారు. "ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే నా ఏకైక సంకల్పం. కృష్ణా, గోదావరి సహా అన్ని నదులను అనుసంధానించి, రిజర్వాయర్లను నింపగలిగితే ఒక ఏడాది వర్షాలు లేకపోయినా ఇబ్బంది ఉండదు. చెరువులు నింపాలి, భూగర్భ జలాలను పెంచాలి. భూమిని ఒక పెద్ద జలాశయంగా మార్చాలి" అని తన దార్శనికతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.

# వెయ్యి ఎకరాల్లో కాటేజీలు

**గిరిజనులకు నెలలో ఒకరోజు స్పర్శ దర్శనం..**

**రూ.300 టికెట్‌కు ఒక లడ్డూ ఉచితం**

**తిరుమల తరహాలో అభివృద్ధి.. శ్రీశైలం ట్రస్ట్ బోర్డు కీలక నిర్ణయాలు**

శ్రీశైలం, నవంబర్ 19 (ఈవార్తలు): శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఇందులో సుమారు వెయ్యి ఎకరాల్లో 150 ఏ-గ్రేడ్ కాటేజీలు, 50 కమ్యూనిటీ సత్రాలు, పార్కింగ్ ప్రదేశాల నిర్మాణం. తిరుమల తరహాలో సమగ్ర అభివృద్ధి చేపట్టేందుకు ఆమోద ముద్ర వేశారు. మల్లమ్మ కన్నీరు ఆలయం నుంచి డంపింగ్ యార్డు వరకు రోడ్ల నిర్మాణం, పాతాళగంగ వద్ద కర్మకాండల కోసం షెడ్ ఏర్పాటు చేయనున్నారు. స్థానిక చెంచు గిరిజనులకు ప్రతి నెల ఒక రోజు మల్లన్న స్పర్శ దర్శనం, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో కోలను భారతి ఆలయాన్ని దత్తత తీసుకోవడానికి ఆమోదం తెలిపారు. రూ.500 టికెట్లతో స్పర్శ దర్శనం పొందిన భక్తులకు 100 గ్రాముల 2 లడ్డూలు, రూ.300 టికెట్లతో 100 గ్రాముల ఒక లడ్డూ ఉచితంగా ఇచ్చేందుకు ట్రస్ట్ బోర్డు ఓకే చెప్పింది. అయితే, ఈ ప్రతిపాదనను డిసెంబర్ 1 నుంచి అమలు చేయబోతున్నట్లుగా అధికారులు వెల్లడించారు.



# చర్చలకు సిద్ధమన్నా చంపేస్తారా?

**మారేడుమిల్లి ఘటనపై సీపీఐ రామకృష్ణ**

అమరావతి, నవంబర్ 19 (ఈవార్తలు): అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా సహా ఆరుగురిని ఎన్‌కౌంటర్ చేయడం దుర్మార్గమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వారిపై దమనకాండ కొనసాగించడం దారుణమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా హతమార్చడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని రామకృష్ణ స్పష్టం చేశారు. ఆంధ్ర-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా హింసాత్మక విధానాలను విడనాడాలని రామకృష్ణ హితవు పలికారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా మావోయిస్టులతో చర్చలు జరిపి, సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని సీపీఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన

హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తు

**ఏపీ ప్రభుత్వం సంచలన ఆదేశాలు**

**54.87 కోట్ల బ్లాక్ మనీ ట్రాన్సాక్షన్**

**తిరుపతి, నెల్లూరు, చిత్తూరుల్లోని ఆస్తులు జప్తు**

విజయవాడ, నవంబర్ 19 (ఈవార్తలు): ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆయన కుమారులు మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న చర, స్థిరాస్తులన్నింటినీ జప్తు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని భూములు, ఇతర ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. మద్యం కుంభకోణం ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టిందని సిట్ తన విచారణలో గుర్తించింది. సుమారు రూ. 54.87 కోట్ల నల్లధనాన్ని అధికార అండతో భూ లావాదేవీల ద్వారా మళ్లించినట్టు సిట్ నిర్ధారించింది. ఈ మేరకు సిట్ చేసిన విజ్ఞప్తి ఆధారంగా హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ అవినీతి నిరోధక చట్టం కింద ఈ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు చేపట్టాలని డీజీపీని ప్రభుత్వం ఆదేశించింది.

# కోనసీమ జిల్లాలో హిడ్మా అనుచరుడి అరెస్ట్

కోనసీమ జిల్లా, నవంబర్ 19 (ఈవార్తలు): కోనసీమ జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలు కలకలం రేపాయి. మావోయిస్టు అగ్రనేత హిడ్మా అనుచరుడిగా భావిస్తున్న మడివి సరోజ్‌ను పోలీసులు రావులపాలెంలో ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. అతడిని అరెస్ట్ చేసి, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు సమాచారం. మారేడుమిల్లి సమీపంలో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో హిడ్మా అనుచరుడిగా ఉన్న మడివి సరోజ్ రావులపాలెంలో తలదాచుకున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు అతడిని గుర్తించి అరెస్ట్ చేశాయి. అరెస్టయిన మడివి సరోజ్ స్వస్థలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంగా గుర్తించారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ తర్వాత ఏజెన్సీ నుంచి తప్పించుకుని కోనసీమ ప్రాంతానికి వచ్చాడా? లేక మరేదైనా కారణంతో ఇక్కడ ఆశ్రయం పొందుతున్నాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ అరెస్ట్‌తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరోసారి మావోయిస్టుల కదలికలపై చర్చ మొదలైంది.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

కడప, నవంబర్ 19 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

# నేడు సీబీఐ కోర్టుకు జగన్



హైదరాబాద్, నవంబర్ 19 (ఈవార్తలు): వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం తర్వాత అక్రమాస్తుల కేసులో గురువారం హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకానున్నారు. ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గత ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకాలేదని, ప్రస్తుతం ఈ కేసుల్లోని డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అని సీబీఐ వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, నవంబర్ 21లోగా వ్యక్తిగతంగా హాజరుకావాలని జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, గడువుకు ఒకరోజు ముందే ఆయన కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జగన్ కోర్టు అనుమతితో ఐరోపా పర్యటనకు వెళ్లారు. పర్యటన ముగిసిన వెంటనే వ్యక్తిగతంగా హాజరుకావాలని అప్పుడే కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఆయన హాజరుకాకుండా మినహాయింపు కోరారు. సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, అక్రమాస్తుల కేసులో జగన్ 2013 సెప్టెంబరు నుంచి బెయిల్‌పై బయట ఉన్న విషయం తెలిసిందే.

# మైనారిటీల అభివృద్ధికి చర్యలు

**మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ.. జగిత్యాల జిల్లా సందర్శన**

జగిత్యాల టౌన్, నవంబర్ 19 (ఈవార్తలు): మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అన్నారు. బుధవారం ఆయన జగిత్యాల జిల్లాను సందర్శించారు. ఆయనకు కలెక్టర్ సత్యప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు.. మైనార్టీ రెసిడెన్సియల్ స్కూళ్లకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై, మైనార్టీ స్కూల్లలో విద్య, ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు, ఓవర్సీస్ పథకం, మైనార్టీ రెసిడెన్సియల్స్ స్కూళ్లలో అందించే విద్య, ఆహారం, ఇతర వసతులపై చర్చించారు. పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమీక్షించారు. అన్సారీ మాట్లాడుతూ.. ఎకనామిక్ రీహాబిలిటేషన్ సెంటర్లపై, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌పై కమిషన్ ద్వారా మద్దతు ఇస్తామని తెలిపారు. అర్హులైన మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తామని అన్నారు. మసీదులు, గ్రేవీ యార్డ్ల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అడిషనల్ ఎస్పీ, జిల్లా మైనార్టీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ చట్టం తెలియాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల టౌన్, నవంబర్ 19 (ఈవార్తలు): ప్రతి ఒక్కరు సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సత్యసాయి అరుదైన ఆధ్యాత్మిక శక్తి: పవన్



పుట్టపర్తి, నవంబర్ 19 (ఈవార్తలు): ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబాను 'ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన ఆధ్యాత్మిక శక్తి'గా అభివర్ణించారు. అనంతపురం జిల్లాలో ఆయన జన్మించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విదేశాల్లో సైతం సత్యసాయికి లక్షలాది మంది భక్తులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రభుత్వాలు ఆలోచించకముందే జల్‌జీవన్ మిషన్ తరహాలో సామాన్యులకు తాగునీరు అందించిన మహనీయుడని కొనియాడారు. సచిన్ తెందూల్కర్ వంటి ప్రముఖులతో పాటు ఎందరో ఐఏఎస్ అధికారులు సైతం ఆయన ప్రభావానికి లోనయ్యారని గుర్తుచేశారు. సత్యసాయి బాబా స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# నాసా వదిలి వ్యవసాయంలోకి!

**పీహెచ్‌డీ చదివినవారూ సాగు బాట**

**ఇంత గొప్పవారిని చూడటం మంచి అవకాశం**

**కోయంబత్తూర్‌లో ప్రధాని మోదీ**

కోయంబత్తూర్: నాసాలో ఉద్యోగం విడిచి వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్న వారిని తాను చూశానని, తాను తమిళనాడుకు రాకపోతే ఇవన్నీ చూసే అవకాశం కోల్పోయేవాడినని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ, తనకంటే ముందే బీహార్ గాలి తమిళనాడుకు వచ్చిందని పేర్కొన్నారు. రైతులు తనను పలకరించేందుకు తమ చేతిలోని కండువాను ఊపడంతో తనకు ఆ భావన కలిగిందని తెలిపారు.నేను వేదికపైకి రాగానే రైతులు తమ చేతి కండువాను గాల్లోకి ఊపారని, తాను రావడానికి ముందే బీహార్ గాలి ఇక్కడకు వచ్చిందని ఆ దృశ్యాన్ని చూసి అర్థం చేసుకున్నానని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఉన్నారని గుర్తు చేశారు. వ్యవసాయం తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఇక్కడ తాను ఒక ఎగ్జిబిషన్ చూశానని, అందులో చాలా మంది రైతులతో మాట్లాడే అవకాశం తనకు లభించిందని అన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్, పీహెచ్‌డీ చదువుకున్న వారు కూడా వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. నాసాలో ఉద్యోగం విడిచి వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్న వారిని తాను చూశానని, వారు యువతకు నైపుణ్యాలు నేర్పుతున్నారని అన్నారు. ఇక్కడకు రాకపోయి ఉంటే వాటిని చూసే అవకాశం ఉండేది కాదని, ఈ విషయాన్ని తాను బహిరంగంగా అంగీకరిస్తున్నానని అన్నారు. వారి ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు.



## తుది దశకు భారత్-అమెరికా చర్చలు

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి**




న్యూఢిల్లీ: భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకుంటున్నాయి. ఒప్పందం న్యాయంగా, సమానంగా, సమతుల్యంగా కుదిరిన వెంటనే శుభవార్త వెలువడుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సూచనప్రాయంగా వెల్లడించారు. ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన ఆర్థిక సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందంలో భారత రైతులు, మత్స్యకారులు, చిన్న పరిశ్రమల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తామని గోయల్ స్పష్టం చేశారు. "మన దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలి. రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన, సమానమైన పరిష్కారం లభించినప్పుడు మెరుగైన ఫలితాలు వస్తాయి. అప్పుడు మీరు శుభవార్త వింటారు" అని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇప్పటికే ఆరు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయని గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని, అమెరికా నుంచి ఎల్పీజీ దిగుమతి వంటి దీర్ఘకాలిక ఒప్పందాలు భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయని అన్నారు. ఈ స్నేహం శాశ్వతంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత 191 బిలియన్ డాలర్ల నుంచి 500 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా నుంచి బాదం, పిస్తా, యాపిల్స్ వంటి ఉత్పత్తులకు భారత మార్కెట్లో ప్రవేశం కల్పించాలని ఆ దేశం కోరుతోంది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికా వరుసగా నాలుగోసారి భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచిన విషయం తెలిసిందే.

# బ్యాంకుల నుంచి '1600' సిరీస్‌తోనే కాల్స్

**దేశంలోని బ్యాంకులకు ట్రాయ్ ఆదేశాలు**

**వివిధ సంస్థలకు దశలవారీగా గడువు**

**బీమా సంస్థలకు గడువుపై ఐఆర్‌డీఏఐతో చర్చలు**



న్యూఢిల్లీ: దేశంలో నానాటికీ పెరిగిపోతున్న స్పామ్, మోసపూరిత కాల్స్‌కు అడ్డుకట్ట వేసేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగంలోని సంస్థలతో పాటు ప్రభుత్వ విభాగాలు తమ సర్వీస్, లావాదేవీల కాల్స్ కోసం తప్పనిసరిగా '1600' తో మొదలయ్యే నంబర్ సిరీస్‌ను ఉపయోగించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల వినియోగదారులు ఏది అసలైన కాల్, ఏది మోసపూరిత కాల్ అనేది సులువుగా గుర్తించగలుగుతారు. ఈ కొత్త నిబంధనను దశలవారీగా అమలు చేసేందుకు ట్రాయ్ గడువులను నిర్దేశించింది. వాణిజ్య బ్యాంకులు (ప్రభుత్వ, ప్రైవేట్, విదేశీ) 2026, జనవరి 1 నాటికి ఈ సిరీస్‌కు మారాల్సి ఉంటుంది. రూ. 5,000 కోట్లకు పైగా ఆస్తులున్న పెద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, పేమెంట్స్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకు 2026, ఫిబ్రవరి 1 గడువుగా విధించారు. మ్యూచువల్ ఫండ్లు, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు 2026, ఫిబ్రవరి 15 వరకు సమయం ఇచ్చారు. మిగిలిన ఎన్‌బీఎఫ్‌సీలు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు 2026, మార్చి 1 తుది గడువుగా నిర్ణయించారు. క్వాలిఫైడ్ స్టాక్‌బ్రోకర్లు , 2026 మార్చి 15 నాటికి ఈ మార్పు పూర్తి చేయాలి. ఇప్పటికే దాదాపు 485 సంస్థలు '1600' సిరీస్‌లో 2800కి పైగా నంబర్లను వినియోగిస్తున్నాయని ట్రాయ్ తెలిపింది. అయినప్పటికీ, కొందరు ఇప్పటికీ పాత 10-అంకెల నంబర్లను వాడుతూ ఉండటంతో మోసాలకు ఆస్కారం ఏర్పడుతోందని భావించిన ట్రాయ్, ఈ మార్పును తప్పనిసరి చేసింది. ఇక బీమా రంగానికి సంబంధించిన గడువుపై ఐఆర్‌డీఏఐతో చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే తేదీలను ప్రకటిస్తామని ట్రాయ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కొత్త నిబంధన అమలుతో వినియోగదారుల ఆర్థిక భద్రత మెరుగుపడటంతో పాటు, సంస్థల పేరుతో జరిగే మోసపూరిత కాల్స్‌కు అడ్డుకట్ట పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# భారీగా పుంజుకున్న స్టాక్ మార్కెట్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఆరంభంలో నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించినప్పటికీ, చివరికి బలంగా పుంజుకుని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఐటీ, ఎంపిక చేసిన లార్జ్-క్యాప్ షేర్లలో భారీ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు బలపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 513.45 పాయింట్లు పెరిగి 85,186.47 వద్ద, నిఫ్టీ 142.60 పాయింట్లు లాభపడి 26,052.65 వద్ద స్థిరపడ్డాయి. ఉదయం సెషన్ నెగటివ్‌గా 84,643 వద్ద మొదలైన సెన్సెక్స్, ఒక దశలో మరింత బలహీనపడింది. అయితే, కనిష్ఠ స్థాయిల నుంచి 700 పాయింట్లకు పైగా కోలుకుని 85,236 వద్ద రోజు గరిష్ఠాన్ని తాకింది. ఆషికా ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ విశ్లేషణ ప్రకారం, నిఫ్టీ 25,850 మద్దతు స్థాయి వద్ద బలమైన కొనుగోళ్ల మద్దతును పొందింది. అక్కడి నుంచి బుల్స్ పట్టు సాధించి, కీలకమైన 26,000 మార్కును తిరిగి అందుకున్నాయని పేర్కొంది. కేంద్ర వాణిజ్య మంత్రి చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కొత్త ఆశలు చిగురించడమే మార్కెట్ల పునరుత్తేజానికి ప్రధాన కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో విలువ ఆధారిత కొనుగోళ్లు పెరిగాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ సూచీ 2.97 శాతం మేర భారీగా ఎగబాకింది. బ్యాంక్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు కూడా లాభపడ్డాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. అయితే, బ్రాడర్ మార్కెట్‌లో మిడ్‌క్యాప్ షేర్లలో స్వల్ప కొనుగోళ్లు కనిపించగా, స్మాల్‌క్యాప్ సూచీ 0.43 శాతం మేర నష్టపోయింది.

# భారత్‌పై చైనా నకిలీ ప్రచారం

**ఆపరేషన్ సిందూర్‌పై దుష్ప్రచారం**

**రాఫెల్ విశ్వాసాన్ని దెబ్బతీసే కుట్ర**

**జే-35 విమానాలకు డిమాండ్ కోసమే**

**అమెరికా కాంగ్రెస్ సంచలన నివేదిక**




న్యూయార్క్: పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో, పాకిస్థాన్ మరియు పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై జరిగిన ఈ సైనిక చర్యపై అమెరికా కాంగ్రెస్ నిపుణుల సంఘం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో పలు సంచలన అంశాలను వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత, కృత్రిమ మేధను ఉపయోగించి భారత్‌ను లక్ష్యంగా చేసుకుని చైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని ఆరోపించింది. అమెరికా-చైనా ఆర్థిక, భద్రతా సమీక్ష కమిషన్ తన వార్షిక నివేదికలో ఈ సంచలన అంశాలను ప్రస్తావించింది. నివేదిక ప్రకారం, చైనా కృత్రిమ మేధస్సును ఉపయోగించి నకిలీ చిత్రాలను సృష్టించి, ఫేక్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా వాటిని ప్రచారం చేసింది. తాము తయారు చేసిన క్షిపణులు భారత్, ఫ్రాన్స్ (రఫేల్) యుద్ధ విమానాలను కూల్చివేశాయని చైనా ప్రచారం చేసుకుంది. దీని వెనుక ఒక వ్యూహం ఉందని, ప్రపంచవ్యాప్తంగా రఫేల్ యుద్ధ విమానాలపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయడమే ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశమని నివేదిక అభిప్రాయపడింది. అదే సమయంలో, తన సొంత జే-35 యుద్ధ విమానాలకు డిమాండ్ పెంచుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించింది. చైనా అనుసరిస్తున్న గ్రే జోన్ వ్యూహంలో అసత్య ప్రచారం ఒక భాగమని ఈ నిపుణుల సంఘం తన నివేదికలో పేర్కొంది. భారత్-పాకిస్థాన్ మధ్య ఆరు నెలల క్రితం చోటు చేసుకున్న ఉద్రిక్తతలను ఆసరాగా చేసుకుని, చైనా తన ఆయుధ సంపత్తిని గొప్పగా చూపించుకునే ప్రయత్నం చేసిందని తెలిపింది. ప్రత్యక్ష సైనిక ఘర్షణ లేకుండానే భౌగోళిక రాజకీయాలపై ప్రభావం చూపడానికి చైనా వ్యూహాలను రచిస్తుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.

## పుల్వామా చెరువులో ఢిల్లీ సూసైడ్ బాంబర్ ఫోన్

పుల్వామా: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహమ్మద్ అలియాస్ నబీకి సంబంధించిన వీడియోపై కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతను ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ రికార్డ్ చేసిన వీడియో ఘటన జరగడానికి కనీసం వారం రోజుల ముందే చిత్రీకరించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ వివరాలను ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది. ఆ వీడియో ఉన్న ఫోన్‌ను నబీ తన సోదరుడికి ఇవ్వగా, అతను భయంతో దాన్ని ఓ చెరువులో పడేసినట్లు తేలింది. నవంబర్ 10న కారు బాంబు దాడికి పాల్పడటానికి వారం ముందు, నబీ జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో ఉన్న తన ఇంటికి వెళ్లాడు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అతడు, తిరిగి వెళ్లే ముందు తన రెండు ఫోన్లలో ఒకదాన్ని తన సోదరుడికి ఇచ్చాడు. అయితే, నబీ సహోద్యోగులైన డాక్టర్ ఆదిల్ అహ్మద్, డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షహీన్ సయీద్‌లను ఉగ్రవాద సంబంధిత ఆరోపణలపై పోలీసులు వరుసగా అరెస్ట్ చేయడంతో నబీ సోదరుడు భయాందోళనలకు గురయ్యాడు. తన అన్న కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారని తెలియడంతో, ఆ ఫోన్‌ను ఇంటి దగ్గర్లోని చెరువులో పడేశాడు. నబీకి చెందిన రెండు ఫోన్ల సిగ్నల్స్ ట్రేస్ చేయగా, ఒకటి ఢిల్లీలో, మరొకటి పుల్వామాలో స్విచ్ ఆఫ్ అయినట్లు అధికారులు గుర్తించారు. పుల్వామాలోని నబీ ఇంటికి చేరుకుని అతని సోదరుడిని విచారించగా అసలు విషయం బయటపడింది. ఆ తర్వాత చెరువు నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నీటిలో పడటంతో ఫోన్ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, ఫోరెన్సిక్ నిపుణులు కొన్ని రోజుల తర్వాత దాని నుంచి వీడియోను విజయవంతంగా రికవరీ చేశారు. ఆ వీడియోలో, ఇస్లాంలో ఆత్మహత్య నిషిద్ధమైనప్పటికీ, ఇలాంటి దాడులను "అమరవీరుల చర్యలు"గా అభివర్ణిస్తూ నబీ మాట్లాడాడు. "మరణానికి భయపడకండి, జరగాల్సింది జరిగి తీరుతుంది" అని అతను అందులో పేర్కొన్నాడు. ఈ దాడి వెనుక పక్కా ప్రణాళిక ఉందని ఈ వీడియో రుజువు చేస్తోందని అధికారులు తెలిపారు.

# ముద్దుపెట్టబోతే నాలుక కొరికిన మాజీ ప్రేయసి

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఒక వ్యక్తి తనపై లైంగిక దాడికి ప్రయత్నించి, బలవంతంగా ముద్దు పెట్టబోయినందుకు ఆ వ్యక్తి నాలుకను ఓ యువతి కొరికేసిన సంఘటన కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం చంపి (35) అనే వివాహితుడు అదే ప్రాంతానికి చెందిన ఒక యువతితో గతంలో ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. అయితే, ఆ యువతికి ఆమె తల్లిదండ్రులు వేరొకరితో వివాహం నిశ్చయించడంతో అతనికి దూరంగా ఉండటం మొదలు పెట్టింది. ఈ పరిణామం తట్టుకోలేని చంపి ఆమెను కలుసుకోవడానికి తరచూ ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఆమె గ్రామ సమీపంలోని చెరువు వద్దకు ఒంటరిగా వెళ్లడం గమనించాడు. వెంటనే ఆమెను వెంబడించి, అదును చూసి ఆమెను పట్టుకుని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటించినా వినకుండా బలవంతంగా ముద్దు పెట్టడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో తీవ్రంగా ప్రతిఘటించిన యువతి అతని నాలుకను బలంగా కొరికేసింది. దాంతో నాలుకలో కొంత భాగం తెగిపోయి తీవ్ర రక్తస్రావం అయింది. చంపి బాధతో గట్టిగా అరవడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అతడిని వెంటనే సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా, మెరుగైన చికిత్స కోసం కాన్పూర్‌లోని మరొక పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ దినేష్ త్రిపాఠి స్పందిస్తూ నిందితుడు చంపిపై కేసు నమోదు చేశామని, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామనితెలియజేశారు.

## అల్ ఫలాహ్ వర్సిటీ నుంచి 10 మంది మిస్సింగ్?

న్యూఢిల్లీ: ఢిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలా విశ్వవిద్యాలయం వ్యవహారాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన దాదాపు 10 మంది కనిపించకుండా పోయినట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. కనిపించకుండా పోయిన వ్యక్తుల ఫోన్‌లు స్విచ్ఛాఫ్ అని వస్తున్నాయి. ఇందులో ముగ్గురు కశ్మీరీలు ఉన్నారని తెలుస్తోంది. ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో అరెస్టైన నిందితులకు ఈ విశ్వవిద్యాలయంతో సంబంధం ఉన్నట్లు విచారణలో బయటపడింది. తాజాగా, పదిమంది కనిపించకుండా పోవడం గమనార్హం. విశ్వవిద్యాలయం నుంచి కనిపించకుండా పోయిన వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయని, వీరిలో ముగ్గురు కశ్మీరీ వాసులు ఉన్నారని నిఘా వర్గాలను ఉటంకిస్తూ వార్తలు వచ్చాయి. ఢిల్లీలోని పేలుడు ఘటనతో ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో వీరికి సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఢిల్లీ కారు పేలుడు కేసులో ఈ విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు వైద్యులు సహా తొమ్మిది మంది అరెస్టయ్యారు.

## మా అమ్మను అప్పగిస్తే చంపేస్తారు

**షేక్ హసీనా కుమారుడు ఆందోళన**



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తల్లిని బంగ్లాదేశ్‌కు అప్పగిస్తే అక్కడి మిలిటెంట్లు ఆమెను చంపేస్తారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తన తల్లికి భద్రత కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సరిహద్దుల్లో ఉగ్రవాదం పెరిగిపోతోందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని భారత్‌ను హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సాజీబ్ మాట్లాడుతూ.. తన తల్లిని అప్పగించాలన్న బంగ్లాదేశ్ ప్రభుత్వ అభ్యర్థనను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుత బంగ్లా ప్రభుత్వం న్యాయ ప్రక్రియను అపహాస్యం చేస్తోందని ఆరోపించారు. తన తల్లిపై తప్పుడు కేసులు బనాయించారని, 17 మంది న్యాయమూర్తులను తొలగించి, పార్లమెంట్ ఆమోదం లేకుండానే చట్టాలను సవరించి విచారణ జరుపుతున్నారని విమర్శించారు. కనీసం డిఫెన్స్ లాయర్లను కూడా కోర్టులోకి అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "భారత్ మా అమ్మ ప్రాణాలను కాపాడింది. ఆమె బంగ్లాదేశ్ విడిచిపెట్టకపోయి ఉంటే, మిలిటెంట్లు ఆమెను చంపేసేవారు" అని సాజీబ్ అన్నారు. ప్రస్తుత యూనుస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హసీనా హయాంలో అరెస్టయిన వేలాది మంది ఉగ్రవాదులను విడుదల చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థలు బంగ్లాదేశ్‌లో స్వేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపారు. బంగ్లా ఉగ్రవాదంపై ప్రధాని మోదీ కూడా తీవ్ర ఆందోళనతో ఉన్నారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. తన తల్లిని అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం చేసిన అభ్యర్థనను భారత్ తిరస్కరిస్తుందన్న నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

## వైట్‌హౌస్ విందుకు మస్క్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ల మధ్య విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. గతంలో ఓ బిల్లు విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తడంతో, మస్క్ వైట్‌హౌస్‌కు దూరంగా ఉంటున్నారు. అయితే, ఈ గొడవల తర్వాత తొలిసారిగా ఎలాన్ మస్క్ వైట్‌హౌస్‌లో అడుగుపెట్టడం రాజకీయ, వ్యాపార వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ దాదాపు ఏడేళ్ల తర్వాత అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన గౌరవార్థం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులను ఆహ్వానించగా, వారిలో ఎలాన్ మస్క్ కూడా ఉండటం విశేషం. ట్రంప్ ఆహ్వానం మేరకు మస్క్ ఈ విందులో పాల్గొన్నారు. ఈ విందుకు మస్క్‌తో పాటు పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో, ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా సీఈవో జెన్సెన్ హువాంగ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు కూడా హాజరయ్యారు. ఒకప్పుడు ప్రభుత్వ విధానాలపై విభేదించి సలహా మండలి నుంచి వైదొలిగిన మస్క్, ఇప్పుడు మళ్లీ ట్రంప్ ఇచ్చిన విందులో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో వీరిద్దరి మధ్య దూరం తగ్గిందనే చర్చ మొదలైంది.

## ఉగ్రవాదిని చితకబాదిన ఖైదీలు

సబర్మతి: ఆముదం గింజల నుంచి అత్యంత ప్రమాదకర విషం (రైసిన్) తయారు చేసి అమాయకుల ప్రాణాలు తీయాలని చూసిన ఉగ్రవాది అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ పై జైలులో దాడి జరిగింది. అహ్మద్ ను యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం విదితమే. ప్రస్తుతం అతడు గుజరాత్ లోని సబర్మతి జైలులో హైసెక్యూరిటీ బ్యారక్ లో ఉన్నాడు. అయితే, ఏం జరిగిందనే విషయంపై పూర్తి సమాచారం లేనప్పటికీ అహ్మద్ పై తోటి ఖైదీలు దాడి చేసి తీవ్రంగా కొట్టారని తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని, ఖైదీలు ఎందుకు దాడి చేశారనే విషయంపై ఆరా తీస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. ఖైదీలు మూకుమ్మడిగా దాడి చేయడంతో అహ్మద్ ప్రాణాలు కాపాడేందుకు పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని సమాచారం. దాడి గురించిన సమాచారం అందిన వెంటనే గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ బృందం సబర్మతి జైలుకు చేరుకుంది. దాడి ఎలా, ఎందుకు జరిగిందనే అంశంపై దర్యాప్తు ప్రారంభించింది.

## జియో యూజర్లకు జెమినీ ప్రో ఫ్రీ

**రూ.35,100 విలువైన ప్లాన్ ఉచితం**

న్యూఢిల్లీ: రిలయన్స్ జియో తన 5జీ వినియోగదారులకు భారీ శుభవార్త చెప్పింది. 'జియో జెమిని' ఆఫర్‌లో కీలక మార్పులు చేస్తూ, గూగుల్ లేటెస్ట్ ఏఐ మోడల్ 'జెమిని 3'తో కూడిన 'జియో జెమిని ప్రో ప్లాన్'ను ఉచితంగా అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఇప్పటివరకు కేవలం యువతకు మాత్రమే పరిమితమైన ఈ ఆఫర్‌ను ఇప్పుడు అర్హులైన అన్‌లిమిటెడ్ 5జీ వినియోగదారులందరికీ వర్తింపజేసింది. ఈ ఆఫర్ కింద, రూ.35,100 విలువైన జెమిని ప్రో ప్లాన్‌ను జియో 5జీ కస్టమర్లు 18 నెలల పాటు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా పొందవచ్చు. ఈ కొత్త అప్‌గ్రేడ్ బుధవారం నుంచే అందుబాటులోకి వచ్చింది. అర్హులైన వినియోగదారులు తమ మై జియో యాప్‌లోకి వెళ్లి 'క్లెయిమ్ నౌ' బ్యానర్‌పై క్లిక్ చేయడం ద్వారా తక్షణమే ఈ ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ప్రతి భారతీయుడికి అత్యాధునిక ఏఐ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జియో తెలిపింది. ఇటీవల గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ జెమిని 3ని సెర్చ్, జెమిని యాప్, ఏఐ స్టూడియో వంటి వాటిలో వేగంగా అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. జెమిని 3కి ఫొటోలు, పీడీఎఫ్‌లు, చేతిరాత వంటి ఎలాంటి ఇన్‌పుట్ ఇచ్చినా, దాని ఆధారంగా వెబ్‌సైట్ లేదా ఇంటరాక్టివ్ పాఠం వంటివి సృష్టించగలదని ఆయన వివరించారు. ఈ అధునాతన ఏఐ సేవలను ఇప్పుడు జియో తన కస్టమర్లకు ఉచితంగా అందిస్తోంది.

ఈవార్తలు
వినోదవాణి CINEMA
గురువారం 20-11-2025 www.evarthalu.com 6



# అది మా జీన్స్‌లోనే ఉంది: యాంకర్ సుమ



కొన్నాళ్లుగా సుమ రిటైర్మెంట్ గురించి సోషల్ మీడియా లో చర్చ నడుస్తోంది. పైగా రీసెంట్ గా సీనియర్ నటి తులసి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సుమను కూడా ఆ జోన్ లోకి లాగుతూ అందరూ దీనిపై డిస్కషన్స్ చేస్తున్నారు. సుమ ఏజ్ పెరిగిపోతుందని, ఆమె తర్వాత ఆ స్థాయికి ఎవరు వస్తారనే దానిపై డిస్కషన్స్ చేస్తుంటే, కొందరు యాంకర్లు సైతం సుమకు ఎక్కువ ఛాన్సులొస్తున్నాయని, తమకు రావడం లేదని అంటున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది. తన రిటైర్మెంట్ వార్తలపై రీసెంట్ గా సుమ రెస్పాండ్ అయ్యారు. సుమ స్పెషల్ రోల్ లో నటించిన ప్రేమంటే మూవీ నవంబర్ 21న రిలీజ్ కానుండగా, ఆ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఈ విషయంలో రెస్పాండ్ అయి తన రిటైర్‌మెంట్ గురించి మాట్లాడిన వాళ్లకు కౌంటర్ ఇవ్వడంతో పాటూ క్లారిటీ కూడా ఇచ్చారు. తన తల్లికి 81 ఏళ్ల అని, ఆమె ఇప్పటికీ చాలా యంగ్ గా ఉన్నారని, ఆమే రిటైర్మెంట్ ఇవ్వనప్పుడు తానెందుకు రిటైర్ అవాలని తిరిగి ప్రశ్నించారు సుమ. చాలా మంది తన రిటైర్మెంట్ గురించి అడుగుతున్నారని, కానీ తన ఫ్యామిలీ జెనెటిక్స్ చాలా స్ట్రాంగ్ అని, తన అమ్మమ్మ 101 ఏళ్లు బతికారని, తన పెద్ద మామయ్యకు 99ఏళ్లు, ఇప్పటికీ ఆయన అడ్వకేట్‌గా వర్క్ చేస్తున్నారని, కాబట్టి తాను ఇప్పట్లో రిటైర్ అయ్యే ఛాన్సే లేదని స్పష్టం చేశారు



## 800 మందితో విశాల్ ఫైటింగ్!

హీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో సినిమాలు తెరకెక్కించడం మొదలు పెట్టాడు. ప్రస్తుతం విశాల్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న చిత్రం మకుటం. దుషార విజయన్, అంజలి హీరోయిన్లగా నటిస్తున్నారు. సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి భారీ యాక్షన్ సీక్వెన్స్ ఒకటి తెరకెక్కించారు. ఈ ఫైట్ సీన్ ఏకంగా 800 మంది ఫైటర్ల మధ్య చిత్రీకరించారు. ఈ సన్నివేశం ఒక్కటే 17 రోజుల పాటు చిత్రీకరించారు.. అంటే సీన్ ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ యాక్షన్ సన్నివేశం సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సీన్ లో ప్రత్యేకత ఏంటంటే? 800 మంది ఫైటర్లతో విశాల్ ఓ యోధుడిలా పోరాటం చేసినట్లు తెలుస్తోంది. ఇంత వరకూ ఇలాంటి భారీ యాక్షన్ సీక్వెన్స్ విశాల్ ఎప్పుడూ చేయలేదు. యాక్షన్ సన్నివేశాల్లో ఎంతో వైవిధ్యత ప్రయత్నించాడు. కానీ భారీ ఎత్తున ఫైటర్ల మధ్యలో సీన్స్ చేయలేదు. ఆ రకంగా విశాల్ కిదే తొలి అనుభవం. ఈ ఛాన్స్ తీసుకుంది విశాల్ అని తెలుస్తోంది. తానే ఈ సినిమాకు దర్శకుడు కావడంతో? యాక్షన్ సన్నివేశాన్ని మరింత గొప్పగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది.

## వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ

సోషల్ మీడియాలో, మీడియాలో 'ఐబొమ్మ రవి' పేరు మారుమోగిపోతోంది. ఇన్నాళ్లూ కొత్త సినిమాలను జనాలకు అరచేతిలో చూపించిన ఆ వెబ్‌సైట్ వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ఎవరు? అతని కథేంటి? అని తెలుసుకోవడానికి నెటిజన్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్యూరియాసిటీని క్యాష్ చేసుకోవడానికి ఇప్పుడు టాలీవుడ్ లో ఒక ఆసక్తికరమైన పరిణామం






చోటుచేసుకుంది. ఇన్నాళ్లూ సినిమాలను పైరసీ చేసిన వ్యక్తి జీవితమే ఇప్పుడు సినిమాగా రాబోతోంది. ఒక నిర్మాణ సంస్థ 'తేజ్ క్రియేటివ్ వర్క్స్' ఈ సంచలన ప్రాజెక్ట్ ను ప్రకటించింది అనే పోస్టర్ సోషల్ మీడియా లో వైరల్ గా మారింది. ఇమ్మడి రవి జీవిత చరిత్ర ఆధారంగా ఒక చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు వారు అనౌన్స్ చేశారు. కేవలం పైరసీ కింగ్ గానే కాకుండా, ఒక వ్యక్తిగా రవి ప్రయాణం ఎలా సాగిందనే కోణంలో ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రకటన ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. నిర్మాణ సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ సినిమాలో రవి జీవితంలోని ఎవరికీ తెలియని వాస్తవాలను చూపించబోతున్నారు. ముఖ్యంగా అతను చేసిన పోరాటం, తన ప్రయాణంలో ఎదుర్కొన్న నమ్మకద్రోహాలు, వెన్నుపోట్ల గురించి ఈ సినిమాలో ప్రధానంగా చర్చించనున్నారు.




## రాజమౌళికి మాధవీలత కౌంటర్



'వారణాసి' టైటిల్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్ లో టెక్నికల్ సమస్య తలెత్తడంతో ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో ఇంకా ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయి. "నాకు దేవుడి మీద పెద్ద నమ్మకం లేదు", "ఇదేనా హనుమంతుడు నడిపించేది?" అంటూ ఆయన చేసిన కామెంట్స్ పై భిన్న వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ బీజేపీ నాయకురాలు మాధవీలత తాజాగా సోషల్ మీడియా వేదికగా ఒక వీడియో రిలీజ్ చేస్తూ రాజమౌళికి సూటిగా కొన్ని ప్రశ్నలు వేశారు. వీడియోలో మాధవీలత మాట్లాడుతూ, "మీ సినిమా వీడియో ప్లే కాకపోతే దానికి టెక్నికల్ కారణాలు ఉంటాయి. మీ కష్టాలకు మీరే బాధ్యులు తప్ప, దానికి దేవుడిని నిందించడం ఏంటి?" అని ప్రశ్నించారు. ఆంజనేయస్వామి వెనుకుండి నడిపిస్తారని వాళ్ళ నాన్నగారు చెప్పిన మాటను రాజమౌళి గుర్తు చేసుకుంటూ, సమస్య రాగానే హనుమంతుడిని అనుమానించడం ఎంతవరకు సబబు అని ఆమె నిలదీశారు. గతంలో 'బాహుబలి' సినిమా ద్వారా రాజమౌళి కోట్లు సంపాదించారని గుర్తు చేసిన మాధవీలత, ఆ సినిమాలో శివలింగాన్ని ఎత్తుకెళ్లే సీన్ ద్వారా శివయ్యను వాడుకున్నారని ప్రస్తావించారు. "అప్పుడు శివుడిని వాడుకుని డబ్బు సంపాదించారు కదా? మరి ఆ తర్వాత ఏ శివాలయానికైనా వెళ్లి దానధర్మాలు చేశారా? ఆ రోజు శివుడి మీద దండకం చదివారా?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు.

## తెలుగులోరాని వారణాసి టైటిల్..




వారణాసి టైటిల్‌ను రాజమౌళి తెలుగులో రిలీజ్ చేయలేదు. ఇంగ్లిష్‌లోనే పేరు కనిపించింది. అయితే, ఆ టైటిల్‌ని రెండేళ్ల క్రితమే సుబ్బారెడ్డి అనే డైరెక్టర్ రిజిస్టర్ చేయించాడు. రాజమౌళి వారణాసి గ్లింప్స్ రిలీజ్ కు రెండు రోజుల ముందే ఒక పోస్టర్ కూడా వదిలారు. ఐతే అవేవి పట్టించుకోకుండా మహేష్ సినిమాకు రాజమౌళి వారణాసి అని టైటిల్ లాక్ చేశాడు. ఐతే సుబ్బారెడ్డి తను రిజిస్టర్ చేయించుకున్న టైటిల్ ఎలా వాడతారంటూ ఫిల్మ్ ఛాంబర్ లో కంప్లైంట్ రైజ్ చేశాడట. ఐతే ఒక్క తెలుగులో తప్ప రాజమౌళి మిగతా భాషల్లో వారణాసి టైటిల్ రిజిస్టర్ చేయించారని తెలుస్తుంది. అందుకే సినిమా టైటిల్ ని తెలుగులో కాకుండా ఇంగ్లీష్ లో వేశారని చెబుతున్నారు. సో వారణాసి ఇంగ్లీష్ టైటిల్ వేయడానికి రీజన్ తెలుగులో ఆల్రెడీ టైటిల్ రిజిస్టర్ అయిందన్న కారణమన్నమాట. మరి వారణాసి ఇంగ్లీష్ టైటిల్ తోనే సినిమా కూడా రిలీజ్ చేస్తారా లేదా ఆ టైటిల్ విషయంలో ఆ డైరెక్టర్ తో బేరసారాలు చేస్తారా అన్నది చూడాలి.



## వాట్సాప్ జాగ్రత్త

సెలబ్రిటీల పేర్లు చెప్పి మోసాలకు పాల్పడటం ఎక్కువైంది. హీరోయిన్స్ ఫేస్ తో వాట్సప్ క్రియేట్ చేసి, కొందరిని సంప్రదించి వారి నుంచి డబ్బు లాగడం వంటివి చేస్తున్నారు. హీరోయిన్స్ ఫేస్ తో ఉంటే వెంటనే జనాలు కనెక్ట్ అవుతారు అనేది వారి అభిప్రాయం కావచ్చు అందుకే మోసగాళ్లు హీరోయిన్స్ ఫోటోలను డీపీలుగా పెట్టి చాటింగ్ చేయడం మొదలు పెట్టి, మెల్లగా మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో కొన్ని రోజుల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ లో తన పేరుతో మోసగాళ్లు వాట్సప్ క్రియేట్ చేసి చాటింగ్ చేస్తున్నారు, డబ్బులు వసూళ్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫోటో షూట్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారి నుంచి జాగ్రత్తగా ఉండండి. నా పేరుతో ఉన్న ఈ అకౌంట్ ను నమ్మవద్దు. అసలు ఆ వాట్సప్ నెంబర్ నాది కాదు. ఇంకా మరెవ్వరైనా ఇలా తన పేరుతో అకౌంట్ క్రియేట్ చేసి, తెలియని నెంబర్ నుంచి మెసేజ్ చేస్తే తప్పకుండా జాగ్రత్తగా ఉండండి అంటూ తన ఫాలోవర్స్ తో పాటు అందరికీ సూచించింది. శ్రీయ సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరుతో ఉన్న వాట్సప్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీరిద్దరు చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. అదే విధంగా మరికొందరు హీరోయిన్స్ పేర్లతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. దాంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఇండస్ట్రీ వర్గాల వారు, పోలీస్ వర్గాల వారు ముందస్తుగా జనాలను హెచ్చరిస్తున్నారు.



## నో చెప్తున్న అనుష్క.. ఎందుకో?

ఆ సీనియర్లకు అనుష్క నో చెబుతోందా? సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, బాలయ్యలకు హీరోయిన్లను ఎంపిక చేయడంలో జరుగుతోన్నజాప్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. అంతా 60 దాటిన హీరోలు కావడంతో? ఆ వయసుకు తగ్గ భామల్ని వెతికి పట్టుకోవడం దర్శకులకు తలకు మించిన భారంగా మారుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు అన్నీ పూర్తయినా? హీరోయిన్ ఎంపిక కారణంగా చివర్లో పెండింగ్ లా మారుతోంది ప్రాజెక్ట్. హీరోల వయసు ముదిరే కొద్ది సమస్య మరింత జఠిలమవుతుంది. దీంతో రిపీటెడ్ భామల్నే మళ్లీ రిపీట్ చేయాల్సి వస్తోంది. త్రిష, నయనతార తప్ప మరో భామ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బాలయ్య కొత్త సినిమా కోసం గోపీచంద్ మలినేని నయనతారను ఎంపిక చేయడం కంటే ముందుగానే స్వీటీ అనుష్కను అప్రోచ్ అయ్యారట. విషయం చెప్పగానే అనుష్క మాత్రం ఆఫర్ ని తిరస్కరించిందట. అందుకు బాలయ్య అని కాదు. ప్రస్తుతం తాను ఉన్న పరిస్థితుల్లో ఏ సినిమా చేయలేనని చెప్పిందట. మరి అనుష్క అలా ఎందుకు చెప్పింది అన్నది తేలాల్సిన అంశం. 'ఘాటీ' సినిమా దగ్గర నుంచి అనుష్క బయట కనిపించని సంగతి తెలిసిందే. బాగా బరువు పెరిగిపోవడంతో దాన్ని తగ్గించుకునే క్రమంలో బయటకు రాలేదు? అనే మాట తొలి నుంచి వినిపిస్తోంది. స్వీటీ ఓకే చెబితే సీనియర్లు అందరికీ అమ్మడు మంచి ఆప్షన్ అవుతుంది.



## గర్ల్‌ఫ్రెండ్‌తో హార్దిక్ కసరత్తులు!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి హాట్ టాపిక్‌గా మారాడు. తన నయా గర్ల్ ఫ్రెండ్, మోడల్ మహికా శర్మతో పెళ్లి కాకుండానే కాపురం మొదలెట్టాడు. ఈ విషయాన్ని ఆయన అధికారికంగా ప్రకటించకపోయినా.. సోషల్ మీడియా పోస్ట్‌లతో పరోక్షంగా వెల్లడించాడు. హార్దిక్ పాండ్యా షేర్ చేసిన ఫోటోలను చూస్తే ఈ ఇద్దరూ సహజీవనం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. తాజాగా మహికా శర్మతో చనువుగా ఉన్న ఫొటోలను హార్దిక్ పాండ్యా పంచుకున్నాడు. ఈ ఫొటోల్లో కుమారుడు అగస్త్య ముందే మహికాతో హార్దిక్ రొమాన్స్ చేశాడు. హార్దిక్ పాండ్యా షేర్ చేసిన ఈ ఇన్‌స్టా పోస్ట్‌లో ఓ వీడియో కూడా ఉంది. ఇందులో హార్దిక్, మహికా శర్మ సంప్రదాయ దుస్తులు ధరించి పూజ చేశారు. ఈ వీడియోలో హార్దిక్.. మహికా శర్మ బుగ్గలపై ముద్దులు పెడుతూ కనిపించాడు. ఈ వీడియో, ఫొటోలు దివాళీ వేడుకలకు సంబంధించినవిగా తెలుస్తోంది. జిమ్‌లో దిగిన మరో ఫొటోలో మహికా శర్మను హార్దిక్ తన ఒడిలో ఎక్కించుకున్నాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ పోస్ట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. కొడుకు ముందే రొమాన్స్ ఏంటని కొందరు ప్రశ్నిస్తుంటే.. హార్దిక్ లైఫ్ బాగుందని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. మహికా శర్మతో కాపురం ఎన్నాళ్లు? అని ఇంకొందరు అడుగుతున్నారు. ఆసియాకప్ 2025 టోర్నీలో గాయపడ్డ హార్దిక్ పాండ్యా.. ఆస్ట్రేలియా పర్యటనకు దూరంగా ఉన్నాడు. జట్టులోకి రీఎంట్రీ ఇచ్చేందుకు ఈ స్టార్ ఆల్‌రౌండర్ తీవ్రంగా కష్టపడుతున్నాడు. ఓవైపు ఫిట్‌నెస్ సాధించేందుకు చెమటోడ్చుతూనే మరోవైపు మహికా శర్మతో సేద తీరుతున్నాడు. నటాషా స్టాంకోవిచ్‌తో కూడా సహజీవనం చేసిన తర్వాతే హార్దిక్ పెళ్లి చేసుకున్నాడు. వీరికి అగస్త్య పుట్టాడు. అయితే ఈ ఇద్దరూ విడాకులు తీసుకొని వేర్వేరుగా ఉంటున్నారు. అగస్త్య మాత్రం కొన్నాళ్లు నటాషా దగ్గర.. ఇంకొన్నాళ్లు హార్దిక్ దగ్గర ఉంటున్నాడు. నటాషాతో విడాకుల అనంతరం బ్రిటీష్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో డేటింగ్ చేసిన హార్దిక్ పాండ్యా ఆమెకు కూడా బ్రేకప్ చెప్పాడు. మహికా శర్మతో సహజీవనం చేస్తున్నాడు. ఈ ఇద్దరూ పెళ్లి పీటలెక్కుతారా? లేక విడిపోతారా? అనేది చూడాలి.



## ఢిల్లీలో క్రీడా టోర్నీలను రద్దు చేయండి: సుప్రీం


దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్–కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది. ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.



## మిచెల్‌కు ఫస్ట్ ర్యాంక్

### రెండో స్థానంలో రోహిత్

వన్డే బ్యాటింగ్ తాజా ర్యాంకుల్లో భారత ఓపెనర్ రోహిత్ శర్మ అగ్రస్థానాన్ని కోల్పోయారు. బ్యాటింగ్ ర్యాంకుల్లో అతను రెండో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ .. ఐసీసీ వన్డే బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలిచాడు. వన్డే బ్యాటర్లలో టాప్ ప్లేస్‌కు చేరుకున్న రెండో న్యూజిలాండ్ బ్యాటర్‌గా నిలిచాడతను. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన సెంచరీ చేశాడు. కరీబియన్ జట్టుతో జరుగుతున్న వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లో అతను సెంచరీ చేశాడు. వన్డేల్లో అతనికి ఇది ఏడో సెంచరీ. ప్రస్తుతం మిచెల్‌కు 782 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రోహిత్ శర్మ కన్నా ఓ పాయింట్ ఎక్కువ ఉన్నాడతను. 1979లో కివీస్ బ్యాటర్ గ్లెన్ టర్నర్ ఒక్కడే ఆ దేశం తరపు నుంచి వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. కివీస్ మాజీ క్రికెటర్లు మార్టిన్ క్రోవ్, ఆండ్రూ జోన్స్, రోజర్ టౌస్, నాథన్ ఆస్టిల్, కేన్ విలియమ్సన్, మార్టిన్ గుప్తిల్, రాస్ టేలర్.. టాప్ అయిదు ర్యాంకుల్లో మాత్రమే నిలిచారు. తాజా ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ బ్యాటర్ జర్దాన్ మూడవ స్థానంలో గిల్ నాలుగవ, కోహ్లీ అయిదో స్థానంలో నిలిచారు.



## పిచ్ ఎలా ఉన్నా రాణిస్తాం

గౌహతి వేదికగా శనివారం నుంచి ప్రారంభమయ్యే భారత్–సౌతాఫ్రికా రెండో టెస్ట్‌కు ఎలాంటి పిచ్ తయారు చేస్తున్నారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ పిచ్ గురించి గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పిచ్ కీలకం కాదని, ఆటగాళ్ల నైపుణ్యం ముఖ్యమని చెప్పుకొచ్చాడు. పిచ్ ఇరు జట్లకు ఒకేలా ఉంటుందని గుర్తు చేశాడు. 'గౌహతిలో తొలి రోజు కాస్త టర్న్ లభిస్తోంది. కాబట్టి టాస్ అంత ముఖ్యం కాదు. మేం మరీ స్పిన్ పిచ్‌ల కోసం చూడటం లేదు. టీమిండియా తొలి టెస్ట్‌లో గెలిచి ఉంటే.. అసలు పిచ్‌ల గురించి చర్చే జరిగేది కాదు. పిచ్ విషయం కాకుండా ఆటగాళ్ల నైపుణ్యం గురించి మాట్లాడుకోవాలి. ఎందుకంటే పిచ్ ఇరు జట్లకు ఒకేలా ఉంటుంది. కాబట్టి గౌహతిలో ఎలాంటి పిచ్ ఉన్నా అందుకు తగ్గట్లు రాణించగల సత్తా మా ఆటగాళ్లకు ఉంది.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. కాగా, గౌహతి పిచ్‌ను ఎర్రమట్టితో సిద్ధం చేశారని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపారు. 'గౌహతి పిచ్ ఎర్రమట్టితో సిద్ధం చేశారు. దీంతో ఎక్కువ పేస్, బౌన్స్ జనరేట్ అయ్యే ఛాన్స్ ఉంది. టీమిండియా ముందే కోరినట్లుగా కచ్చితంగా పిచ్‌లో టర్న్ ఉంటుంది.

# ప్రయాణాలు చేయొద్దు

### లేకపోతే మరింత ప్రమాదం.. గిల్‌కు వైద్యుల సూచన

### పరిస్థితిని బట్టి నిర్ణయం: బీసీసీఐ



**టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక అప్‌డేట్ ఇచ్చింది. సౌతాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో బాధపడిన సంగతి తెలిసిందే. నిద్రలో మెడలు పట్టేసినా.. పెయిన్ కిల్లర్స్ సాయంతో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడే మూడు బంతులు ఆడి రిటైర్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఈ మూడు బంతుల్లో గిల్ ఓ బౌండరీ బాదాడు.**

ఈ బౌండరీ బాదే క్రమంలో అతని మెడ నరాలపై ఒత్తిడి పడి నొప్పి తీవ్రమైంది. దాంతో అతను బ్యాటింగ్ చేయలేక మైదానం వీడాడు. మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. సాయంత్రానికి నొప్పి తీవ్రం కావడంతో గిల్‌ను కోల్‌కతాలోని వుడ్ ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. 24 గంటల తర్వాత అతన్ని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. గిల్‌కు విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. దాంతో అతను రెండో టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ తాజాగా గిల్ గాయానికి సంబంధించి ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. శుభ్‌మన్ గిల్ ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని స్పష్టం చేసింది. 'కోల్‌కతా టెస్ట్‌లో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్‌ను ఆసుపత్రికి తరలించారు. ఒక రోజు అబ్జర్వేషన్‌లో ఉంచి తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం అతను వైద్య చికిత్సకు బాగానే స్పందిస్తున్నాడు. భారత జట్టుతో కలిసి రెండో టెస్ట్ వేదికైన గౌహతికి బుధవారం బయల్దేరుతాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంది. అతని పరిస్థితిని బట్టి రెండో టెస్ట్ ఆడే విషయంపై టీమ్‌మేనేజ్‌మెంట్ తుది నిర్ణయం తీసుకుంటుంది.'అని బీసీసీఐ ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉన్నాడని ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేసింది. కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేయకపోవడం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ పరాజయం నేపథ్యంలో రెండో టెస్ట్ తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం నుంచి గౌహతి వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది.

## రింకూసింగ్ ఊచకోత

### రంజీట్రోఫీలో భారీ శతకం

ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్ దుమ్మురేపుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో శతకాల మోత మోగిస్తున్నాడు. ఈ దేశవాళీ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. తమిళనాడుతో బుధవారం డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో చెలరేగాడు. 247 బంతులాడిన రింకూ సింగ్ 17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176 పరుగుల భారీ స్కోర్ చేశాడు. తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది. ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు 455 పరుగుల భారీ స్కోర్ చేసింది. బాబా ఇంద్రజిత్(149), ఆండ్రూ సిద్ధార్థ్(121) సెంచరీలతో రాణించారు. రింకూ సింగ్ భారీ శతకంతోనే ఈ మ్యాచ్‌లో యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన తొలి రంజీ మ్యాచ్‌లోనూ రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్ కూడా ఫలితం తేలకుండా డ్రాగానే ముగిసింది. రింకూ సింగ్‌కు ఇది 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150ం స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 యావరేజ్‌తో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తమిళనాడు, ఆంధ్ర స్పిన్నర్లను రింకూ సమర్థవంతంగా ఎదుర్కోవడంతో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు రింకూ సింగ్‌ను తీసుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.



## అండర్-19 వరల్డ్ కప్ షెడ్యూల్ వచ్చేసింది



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వచ్చే అండర్–19 ప్రపంచ కప్ షెడ్యూల్‌ను బుధవారం ప్రకటించింది. ఈ టోర్నమెంట్ జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే–నమీబియా వేదికగా జరుగన్నది. ఈ టోర్నీలో 16 జట్లు పాల్గొంటాయి. ఫైనల్‌తో సహా మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ సారి భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌ను చూడలేం. రెండు వేర్వురు గ్రూప్స్‌లో ఉన్నాయి. అండర్–19 ప్రపంచ కప్‌లో నాలుగు గ్రూపులు ఉంటాయి. ఇందులో నాలుగు జట్లు చొప్పున ఉంటాయి. గ్రూప్ దశ తర్వాత సూపర్ సిక్స్.. అందులో నుంచి నాలుగు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఫైనల్ మ్యాచ్ హరారేలో జరుగుతుంది. టోర్నీలో తొలి మ్యాచ్‌ను భారత్–యూఎస్ఏ మధ్య జరుగుతుంది. రెండో మ్యాచ్ జింబాబ్వే–స్కాట్లాండ్‌తో తలపడుతుంది. టాంజానియా తొలిసారిగా వరల్డ్ కప్ ఆడబోతున్నది. మొదటి మ్యాచ్‌ను వెస్టిండిస్‌తో ఆడుతుంది. అండర్–19 ప్రపంచ కప్ మ్యాచ్‌లు హరారే స్పోర్ట్స్ క్లబ్, తకాషింగా స్పోర్ట్స్ క్లబ్, జింబాబ్వేలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌తో సహా ఐదు వేదికల్లో జరుగుగుతాయి. నమీబియాలో నమీబియా క్రికెట్ గ్రౌండ్, హెచ్‌పీ ఓవల్‌లో వరల్డ్ క్లబ్‌లో మ్యాచులు జరుగుతాయి. గ్రూప్–ఏలో భారత్, యూఎస్ఏ, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్–బీలో జింబాబ్వే, పాక్తిస్తాన్, ఇంగ్లండ్, స్కాట్లాండ్.. గ్రూప్–సీలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జపాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి. గ్రూప్–డీలో టాంజానియా, వెస్టిండిస్, ఆఫ్ఘనిస్తాన్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. ఐసీసీ వెబ్‌సైట్‌లో టోర్నమెంట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌లో టాంజానియా అరంగేట్రం చేస్తుండగా.. జపాన్ 2020 తర్వాత మళ్లీ టోర్నీలో అడుగుపడుతున్నది. భారత్ తొలి మ్యాచ్‌ను 15న అమెరికాతో, 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచులన్నీ బులవాయో వేదికగా జరుగుతాయి.

ఈవార్తలు
ప్రజావాణి
సంపాదకీయం
నేటి ఈవార్తలు
గురువారం 20-11-2025 | www.evarthalu.com



# జెన్‌జీకి తెలియని ఐఐటీ రామయ్య!

Happy Birthday!

తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్యకు, ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక ఐఐటీ ప్రవేశాలకు పర్యాయపదం.. ఐఐటీ రామయ్య సర్ (చుక్కా రామయ్య). ఆయన జీవితం నేటి యువతకు ఒక గొప్ప పాఠం. ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు నిరాడంబరమైన వసతులతో ఐఐటీల్లో సీట్లు సాధించే మెళకువలను నేర్పిన ఆయన కృషి చిరస్మరణీయం. 80స్, 90స్ కిడ్స్‌కు ఆయన పేరు ఒక ఫార్ములా. ఆయన పాఠాలు వేదం. ఆయన నేర్పే మెళకువలు ఐఐటీకి ఎంట్రీ. ఇలాంటి గొప్ప వ్యక్తి గురించి జెన్‌జీకి తెలియదు. నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా నేటి యువత ఆయన గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

చుక్కా రామయ్య నల్లగొండ జిల్లాలోని చండూరు మండలం కొండాపురంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గణితంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కొంతకాలం పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. అయితే, తన పూర్తి దృష్టిని ఐఐటీ శిక్షణపై కేంద్రీకరించడం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1980వ దశకంలో, ఐఐటీ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ అంటే కేవలం ఖరీదైన ప్రైవేట్ సంస్థలకే పరిమితమైన రోజుల్లో, రామయ్య హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సమీపంలో ఒక చిన్న తరగతి గదిలో ఉచితంగా లేదా అత్యంత తక్కువ ఫీజుతో ఐఐటీ-జేఈఈ కోచింగ్‌ను ప్రారంభించారు. ఆయన ద్వారా శిక్షణ పొందిన వేల మంది విద్యార్థులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవారు, అత్యుత్తమ ర్యాంకులతో ఐఐటీలతో పాటు దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు సాధించారు. ఆయన శిక్షణ పొందిన వారిలో చాలా మంది నేడు దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. ఆయన కోచింగ్ విధానం అత్యంత క్రమశిక్షణతో కూడి ఉంటుంది. విద్యార్థులు సాధారణ వసతులలో ఉంటూ, కఠోర సాధన ద్వారా విజయం సాధించేలా ప్రోత్సహించారు. ఆయన వ్యక్తిగత జీవితంలో నిరాడంబరత, నిబద్ధతను పాటించారు. 2014లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఎన్నికలలో నల్లగొండ జిల్లా టీచర్స్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు.

### క్రమశిక్షణతోనే లక్ష్యం సాధ్యమని నమ్మేవారు

రామయ్య సర్ తన విద్యార్థులకు కఠోర శ్రమ, క్రమశిక్షణ ద్వారా మాత్రమే ఐఐటీ లక్ష్యాన్ని సాధించడం సాధ్యమవుతుందని చెప్పేవారు. ఆయన కోచింగ్‌లో ఎప్పుడూ నాణ్యత విషయంలో రాజీ పడలేదు. పేద విద్యార్థులకు ఉచితంగా బోధించినా, ఆయన అందించిన విద్య ప్రమాణాలు అత్యున్నతంగా ఉండేవి. ఎంచుకున్న రంగంలో ఎంత కష్టమైనా, పని నాణ్యత విషయంలో ఎప్పుడూ రాజీపడకూడదు అనేవారు. వేల మంది విద్యార్థులను అగ్రస్థానానికి చేర్చినప్పటికీ, ఆయన ఎప్పుడూ ప్రచారానికి దూరంగా, నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు. పేరు, డబ్బు కంటే విద్య, సేవకే ప్రాధాన్యం ఇచ్చారు. విజయం సాధించిన తర్వాత కూడా అహంకారం లేకుండా ఒదిగి ఉండటం, మానవ విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం నేర్చుకోవాలి అని అంటారాయన. రామయ్య సర్ బోధన వెనుక వాణిజ్యపరమైన ఉద్దేశ్యం కంటే, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఒక ఉన్నతమైన భవిష్యత్తును ఇవ్వాలనే సేవా దృక్పథం ఉండేది. ఆయన జీవితం ఒక మాటలో చెప్పాలంటే %-% 'సరళతలో ఉన్నతమైన కృషి'కి నిదర్శనం. ఆయన కేవలం లెక్కలు, భౌతిక శాస్త్ర పాఠాలు మాత్రమే కాదు, జీవితంలో ఎలా ఎదగాలనే పాఠాలు కూడా నేర్పారు.

### పరీక్ష ఒత్తిడిని తట్టుకొనే శక్తినిచ్చారు

కోచింగ్ కేంద్రం అత్యంత నిరాడంబరంగా ఉండేది. ఖరీదైన సౌకర్యాలు, ఏసీలు, లగ్జరీ వసతులు ఉండేవి కావు. విద్యార్థులు గ్రౌండ్ ఫ్లోర్‌పై కూర్చుని చదువుకోవాల్సి వచ్చేది. ఆయన స్వతహాగా గణిత శాస్త్రజ్ఞులు కావడంతో, కోచింగ్‌లో గణితానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలను కూడా గణిత సమీకరణాల ద్వారా పరిష్కరించేలా శిక్షణ ఇచ్చేవారు. గణితంలో పట్టు ఉంటే, ఇంజనీరింగ్‌లోని ఏ సమస్యనైనా సులభంగా పరిష్కరించవచ్చని ఆయన నమ్మేవారు. సైద్ధాంతిక పాఠాలను తక్కువగా బోధించి, ఎక్కువ సమయాన్ని సమస్యలను పరిష్కరించడానికి కేటాయించేవారు. ముఖ్యంగా పాత ఐఐటీ-జేఈఈ ప్రశ్న పత్రాలను విశ్లేషించి, పరిష్కార మార్గాలను చూపేవారు. ఇది విద్యార్థులలో పరీక్ష ఒత్తిడిని తట్టుకునే శక్తిని, వేగంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంచింది. ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజుతో శిక్షణ అందించేవారు. తద్వారా ఎంతో మంది గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వరంలా మారింది. విద్యార్థులు కేవలం క్లాసులకు వచ్చి వెళ్లే పద్ధతి కాకుండా, గురుకుల తరహాలో ఆయన పనితీరు ఉండేది. వ్యక్తిగత పర్యవేక్షణ, మార్గనిర్దేశం అందించేవారు.

**- వీ.ప్రతిభ, రామయ్య సర్ శిష్యురాలు**

**(జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..)**

# పిల్లల మనసు విందాం!

నేటి ఆధునిక జీవనశైలిలో తల్లిదండ్రులు వృత్తి, ఆర్థిక లక్ష్యాల సాధనలో నిరంతరం ఉరుకులు పరుగుల మీద ఉన్నారు. ఈ క్రమంలో అనుకోకుండా పిల్లలకు కేటాయించాల్సిన సమయం, శ్రద్ధ తగ్గిపోతున్నాయి. దీని ఫలితంగా, పిల్లల్లో ఒత్తిడి, ఏకాంతం, మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం పిల్లలు చదువులో ఒత్తిడి మాత్రమే కాకుండా, సామాజికంగా, మానసికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులు అందుబాటులో లేకపోవడం వల్ల పిల్లలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఒంటరిగా బాధపడుతున్నారు.

తల్లిదండ్రుల సమయం దొరకనప్పుడు, పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకు అలవాటుపడి, సామాజిక నైపుణ్యాలను కోల్పోతున్నారు. చదువుల నుంచి అంచనాలు, తల్లిదండ్రుల పోలికలు, స్నేహితుల ఒత్తిడి వారిలో ఆందోళనను పెంచుతున్నాయి. సరైన మార్గదర్శనం లేక, ముఖ్యంగా కౌమార దశలో ఉన్న పిల్లలు భావోద్వేగాల అదుపు కోల్పోయి తప్పుడు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటోంది. అందుకే, తల్లిదండ్రులు తమ పిల్లలతో గడిపే సమయం పరిమాణం కంటే, ఆ సమయం నాణ్యత అత్యంత ముఖ్యం. తల్లిదండ్రులు రోజుకు కనీసం 30 నిమిషాల నుంచి 1 గంట పాటు మొబైల్ ఫోన్లు లేదా ఇతర పనులను పక్కన పెట్టి, పిల్లల కోసం మాత్రమే కేటాయించాలి. ఈ సమయంలో పిల్లలు చెప్పే విషయాలను కేవలం వినడమే కాకుండా, వారి భావోద్వేగాలను, చిన్న చిన్న కష్టాలను, పాఠశాలలో జరిగిన సంఘటనలను సమస్యలుగా పరిగణించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. కలిసి భోజనం చేయడం, చిన్న ఆట ఆడటం లేదా కథలు చదవడం వంటివి చేయడం ద్వారా తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య ఆత్మీయ బంధం బలోపేతం అవుతుంది. పిల్లలను చిన్నప్పటి నుంచే కుటుంబ నిర్ణయాలలో భాగస్వాములను చేయడం వల్ల వారికి బాధ్యత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. పిల్లలు తమ సమస్యలను పంచుకోవడానికి భయపడకుండా ఉండేలా, వారికి ప్రేమను అందించాలి. తల్లిదండ్రులు తమ మొబైల్ వాడకాన్ని తగ్గించుకుని, పిల్లలకు మంచి అలవాట్లలో ఉదాహరణగా నిలవాలి. పిల్లలు మన భవిష్యత్తుకు పునాదులు. వారి ఆర్థిక అవసరాలను తీర్చడం ఎంత ముఖ్యమో, వారి మానసిక, భావోద్వేగ అవసరాలను తీర్చడం అంతే ముఖ్యం. దయచేసి, మన పిల్లల చిన్న బాధలను విందాం, వారి ప్రపంచాన్ని అర్థం చేసుకుందాం, తద్వారా వారు ఆరోగ్యకరమైన, సంతోషకరమైన భవిష్యత్తును నిర్మించుకోగలుగుతారు.

**- అలేఖ్య కట్కం**

"నేడు ప్రపంచ బాలల దినోత్సవం





# పచ్చదనం పారిపోతోంది!

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా మన దేశంలో, పట్టణీకరణ వేగం అనూహ్యంగా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి, విద్య, మెరుగైన జీవన ప్రమాణాల కోసం ప్రజలు నగరాలకు వలస వస్తున్నారు. దీని ఫలితంగా నగరాలు విస్తరిస్తున్నాయి. అయితే, ఈ విస్తరణ వెనుక మనం చెల్లించాల్సిన మూల్యం భారీగా ఉంటోంది. వాస్తవానికి, నగర విస్తరణతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుంది, మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుంది. అనేక అవకాశాలను అందిస్తుంది. కానీ, ప్రతి కొత్త రహదారి, ప్రతి కొత్త భవనం, ప్రతి కొత్త పరిశ్రమ ఏర్పాటు కోసం చెట్లను నరకడం అనివార్యం అవుతోంది.

ఒకప్పుడు నగరాలకు ఊపిరిపోసిన పచ్చటి ప్రాంతాలు, చెరువులు, కుంటలు, ఖాళీ స్థలాలు నేడు కాంక్రీట్ జంగిల్స్‌గా మారిపోయాయి. చెట్లు లేకపోవడం, కాంక్రీట్ నిర్మాణాల అధికం వల్ల నగరాలలో ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతోంది. చెట్లు సహజమైన గాలి శుద్ధి కేంద్రాలు. అవి లేకపోవడం వల్ల వాయు కాలుష్యం పెరిగి, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నగరాల చుట్టూ ఉన్న చెరువులు, నదీ పరీవాహక ప్రాంతాలు ఆక్రమణకు గురికావడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం తగ్గిపోయి, నీటి ఎద్దడి పెరుగుతోంది. పక్షులు, కీటకాలు, చిన్న జంతువులకు నివాసాలు కరువై, జీవవైవిధ్యం దెబ్బతింటోంది. అభివృద్ధి ముసుగులో మనం మన పర్యావరణాన్ని, మన భవిష్యత్తును బలి చేయలేం. నగరీకరణ అనేది అనివార్యం అయినప్పటికీ, అది సుస్థిర అభివృద్ధి సూత్రాలకు లోబడి ఉండాలి. మనం పట్టణీకరణ వేగాన్ని పచ్చదనంతో సమతుల్యం చేయగలిగితేనే, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, జీవించడానికి అనువైన నగరాలను అందించగలుగుతాం. కాబట్టి, నగరాల అభివృద్ధిలో పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వడం తక్షణ కర్తవ్యం.

రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం, మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.